ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -108 పేజీలు - 08 వెల - 03/- బుధవారం 30 జూలై 2025



# డేటా సెంటర్ల ఏర్పాటుకు ఏపీ అనుకూలం

## అమరావతి క్వాంటం వ్యాలీ ప్రయోజనాలు అందుకోండి

- సింగపూర్ లో చంద్రబాబు బృందం మూడో రోజు పర్యటన
- సింగపూర్ పారిశ్రామికవేత్తలతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్
- ఏపీలో అనుకూల పరిస్థితులపై వివరణ
- మంత్రి లోకేశ్ సమక్షంలో యూట్యూబ్ అకాడమీతో ఎంఓయూ
- ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం

**సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు చంద్రబాబు పిలుపు**



సింగపూర్ జూలై 29 (రిపబ్లిక్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రత్యేకించి విశాఖలో దీనికి అవసరమైన ఎకో సిస్టం ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. సింగపూర్ లో మూడోరోజు పర్యటిస్తున్న సీఎం ఆ దేశ పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. త్వరలోనే గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు తెలియచేశారు. అలాగే టీసీఎస్, కాగ్నిజెంట్ సహా వివిధ ఐటీ దిగ్గజ సంస్థలు విశాఖలో తమ సంస్థలను ఏర్పాటు చేస్తున్నాయని వివరించారు.

# పెహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకున్నాం

## ఆపరేషన్ సిందూర్ పై చర్చ సందర్భంగా లోక్ సభలో హోంమంత్రి ప్రసంగం



- ఉగ్రవాదుల మతం చూసి బాధపడొద్దు.. అఖిలేశ్ యాదవ్ కు అమిత్ షా కౌంటర్
- తనకు అడ్డుపడుతున్న ప్రతిపక్ష సభ్యులకు కౌంటర్ ఇచ్చిన షా
- పాకిస్థాన్ తో మీరు చర్చలు జరుపుతారా అంటూ ప్రశ్న
- ఆపరేషన్ మహదేవ్ వివరాలను పార్లమెంట్ లో వెల్లడించిన హోంమంత్రి

2లో.

# ప్రజల సంక్షేమం కోసమే ప్రజా పాలన చేపట్టాం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



2లో.



## ప్రజల అంగీకారం లేకుండా ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించొద్దు

ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి

2లో.

# త్వరలోనే యాప్...

## వేధింపులకు గురైన వారు ఫిర్యాదు చేయొచ్చు

- తప్పు చేసిన వారికి సినిమా చూపించడం ఖాయం: జగన్ వార్నింగ్
- తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో పీఏసీ మీటింగ్ హాజరైన జగన్
- త్వరలోనే కొత్త యాప్ తీసుకువస్తున్నట్టు జగన్ ప్రకటన

**తాడేపల్లి,జూలై 29 (రిపబ్లిక్ న్యూస్)**
వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పీఏసీ) సమావేశంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ ఆసక్తికర ప్రకటన చేశారు. త్వరలో పార్టీ తరఫున ఒక మొబైల్ యాప్‌ను తీసుకువస్తున్నామని, ప్రభుత్వ వేధింపులు లేదా అన్యాయాలకు గురైన వారు ఈ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని ఆయన వెల్లడించారు.

మిగతాది 2లో...



# ఏనుగుల కలకలంపై పవన్ కల్యాణ్ సమీక్ష



- చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల దాడులు
- ఇటీవలే ఏనుగుల దాడిలో ఓ రైతు మృతి
- నిన్న తిరుపతి శ్రీవారి మెట్టు మార్గం వద్ద ఏనుగుల సంచారం

2లో.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

PAV GROUP



ప్రజా సమస్యలను అక్షర సత్యాలతో వెలుగులోకి తీసుకొని వచ్చి పరిష్కారానికై నిత్యం పోరాటం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ దినదినాభివృద్ధి చెందుతున్న ప్రజలందరి పత్రిక ప్రజా రిపబ్లిక్ కు

2వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

PAV GROUP

NATURE OF BUSINESS
Govt Civil Works,
Interior design works,
Plot Developments
Residental Buildings
Commercial Complex
Apartments

REAL ESTATE

శ్రీ పబ్బతి వేణుగోపాల్ గారు
PAV GROUP చైర్మన్
పి4 కమిటీ సభ్యులు, నంద్యాల
శ్రీ వాసవి యువసేన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు,
ఆర్యవైశ్య నాయకులు

9849 423 197, 9618 731 111. D.No.2/428/118, Balaji Complex, Nandyal - 518 501, A.P.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

# త్వరలోనే యాప్...

(మొదటి పేజీ తరువాయి)

జగన్ మాట్లాడుతూ, "త్వరలోనే పార్టీ తరపున యాప్ విడుదలచేస్తాం. ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా వెంటనే ఆ యాప్‌లో వివరాలు నమోదు చేయవచ్చు. ఎవరి కారణంగా అయినా అన్యాయంగా ఇబ్బంది పడ్డా, వారిపై ఆ యాప్ లో ఫిర్యాదు చేయొచ్చు... ఆధారాలు కూడా ఆ యాప్‌లో అందించవచ్చు... ఆ ఫిర్యాదు వెంటనే మన డిజిటల్ సర్వర్‌లోకి వచ్చేస్తుంది" అని తెలిపారు.

ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు 'రెడ్‌బుక్ రాజ్యాంగం' నడుస్తోందని ఆరోపిస్తున్న నేపథ్యంలో జగన్ ఈ డిజిటల్ ఉద్యమానికి తెర లేపడం గమనార్హం. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేశ్ 'రెడ్‌బుక్' తీసుకొచ్చారని, తప్పుచేసినవారిని వదిలేది లేదని హెచ్చరించారని జగన్ గుర్తుచేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఫిర్యాదులపై కచ్చితంగా పరిశీలన చేస్తామని జగన్ స్పష్టం చేశారు. అన్యాయానికి గురైన వారంతా ఈ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని, ఆధారాలుగా ఉన్న వీడియోలు, పత్రాలను అప్‌లోడ్ చేయవచ్చని సూచించారు. "ఈ ఫిర్యాదులపై పరిశీలన జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయం" అని జగన్ మరోసారి హెచ్చరించారు.

# ఏనుగుల కలకలంపై పవన్ కల్యాణ్ సమీక్ష

**చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల దాడులు**

**ఇటీవలే ఏనుగుల దాడిలో ఓ రైతు మృతి**

**నిన్న తిరుపతి శ్రీవారి మెట్టు మార్గం వద్ద ఏనుగుల సంచారం**

గత కొన్నేళ్లుగా ఏనుగులు అటవీ ప్రాంతాలను వదిలి జనావాసాల్లోకి ప్రవేశిస్తూ, పొలాల్లో పనిచేసుకుంటున్న వారిపై దాడులు చేసి చంపేస్తుండడం తెలిసిందే. ఏపీలోనూ ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి. ఇటీవలే చిత్తూరు జిల్లాలో రామకృష్ణంరాజు అనే రైతు ఏనుగుల దాడిలో బలయ్యాడు. నిన్న సోమవారం కూడా తిరుపతి శ్రీవారి మెట్టు మార్గంలో పంప్ హౌస్ వద్ద ఏనుగులు కనిపించాయి. సమీపంలోని పొలాలను ధ్వంసం చేశాయి. ఈ నేపథ్యంలో, ఏపీ డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. తన శాఖ అధికారులు ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏనుగుల గుంపులు పొలాలపైకి రాకుండా, వాటిని అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు. ఏనుగుల సంచారం ఉండే ప్రాంతాల్లో ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తుండాలని, గ్రామస్తులతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ఏనుగుల తాకిడిపై వారికి ముందుగా సమాచారం అందిస్తుండాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఏనుగుల ప్రభావిత గ్రామాల్లో అటవీశాఖ సిబ్బంది పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

# ప్రజల అంగీకారం లేకుండా ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించొద్దు

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపుపై వామపక్షాలు, ప్రజా సంఘాలు ఆందోళన చేస్తున్న విషయం విదితమే. స్మార్ట్ మీటర్ల వల్ల అధికంగా బిల్లులు వస్తున్నాయన్న ప్రచారంతో చాలా మంది వినియోగదారులు వీటి బిగింపును వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలో స్మార్ట్ మీటర్ల అంశంపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టతనిచ్చారు. ప్రజల అంగీకారం లేకుండా ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించవద్దని అధికారులను ఆదేశించారు. ప్రజామోదం లేకుండా ఏ విషయంలోనూ ముందుకు వెళ్లకూడదని అన్నారు. విశాఖపట్నంలో నిన్న మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. పారిశ్రామిక, వ్యాపార సంస్థలకు మాత్రమే ప్రస్తుతం స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి వీటిని బిగించే ఆలోచన లేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో స్మార్ట్ మీటర్లపై తప్పుడు ప్రచారం జరుగుతోందని అన్నారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పీఎం సూర్య ఘర్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి నియోజకవర్గంలో 10 వేల కనెక్షన్లు ఇవ్వాలని సూచించారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో లోఓల్టేజ్ సమస్యలను పరిష్కరించాలని ఏపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్‌ను మంత్రి ఆదేశించారు.

# చెవిరెడ్డి బెయిల్ పిటిషన్ ను కొట్టేసిన ఏసీబీ కోర్టు

**జూన్ 17న చెవిరెడ్డిని బెంగళూరులో అరెస్టు చేసిన ఏపీ పోలీసులు**

**40 రోజులకుపైగా విజయవాడ జైలులో చెవిరెడ్డి**

**జూలై 29 (రిపబ్లిక్ న్యూస్)**

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఏసీబీ కోర్టులో మరోసారి నిరాశ ఎదురైంది. మద్యం కేసులో ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను విజయవాడలోని ఏసీబీ కోర్టు కొట్టివేసింది. గత నెల 17వ తేదీన ఆయన బెంగళూరు నుంచి కొలంబోకు వెళ్లే ప్రయత్నంలో ఉండగా లిక్కర్ స్కామ్ కేసులో ఏపీ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అనంతరం ఆయనను కోర్టు ఆదేశాలతో విజయవాడలోని జిల్లా జైలుకు రిమాండ్ నిమిత్తం తరలించారు. దాదాపు 40 రోజులకు పైగా ఆయన జైలులోనే ఉండగా, ఇదివరకే పలుమార్లు బెయిల్ కోసం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. తాజాగా మరోసారి ఆయన బెయిల్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు తిరస్కరించింది. మరోవైపు లిక్కర్ స్కామ్ కేసులో పరారీలో ఉన్న నిందితులపై నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్లు జారీ అయ్యాయి. పరారీలో ఉన్న 12 మంది అరెస్టుకు వారెంట్ జారీ చేయాలని సిట్ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం వారి అరెస్టుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో అవినాశ్ రెడ్డి, పురుషోత్తం, అనిరుధ్ రెడ్డి, షేక్ సైఫ్, ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డి, బొల్లారం శివ, రాజీవ్ ప్రతాప్ సహా పలువురు నిందితులుగా ఉన్నారు.

# ఏపీ కానిస్టేబుల్ ఫలితాలు వాయిదా..

**జూలై 29 (రిపబ్లిక్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల విడుదల వాయిదా పడింది. ఈ రోజు ఉదయం 11 గంటలకు ఫలితాలు విడుదల కావాల్సి ఉండగా చివరి నిమిషంలో ఫలితాలను వాయిదా వేస్తున్నట్లు హోంమంత్రి అనిత ప్రకటించారు. తుది జాబితాను మరోసారి పరిశీలించాలని పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డ్ నిర్ణయించిందని, ఎలాంటి చిక్కులు రాకూడదనే ఉద్దేశంతోనే వాయిదా వేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ రోజు ఫలితాలను పరిశీలించి బుధవారం విడుదల చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి 2022 జనవరి 22న ప్రిలిమినరీ రాత పరీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,09,579 మంది అభ్యర్థులు కానిస్టేబుల్ ఎగ్జామ్ కు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 5,03,487 మంది హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోగా, 4,58,219 మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత మార్కులను ఓసీలకు 40%, బీసీలకు 35%, ఎస్సీ, ఎస్టీ, ఎక్స్ సర్వీస్‌మెన్ అభ్యర్థులకు 30 శాతంగా నిర్ణయించారు.

# రాయికల్ లో కత్తిపోట్ల కలకలం



**రాయికల్. జూలై 29.( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కేశవ నగర్ లో కత్తిపోట్ల కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల లక్ష్మీ నరసయ్య (60) అనే వ్యక్తిపై అతని కుమారుడైన చిట్యాల రాజేందర్ పదునైన కత్తితో దాడి చేశాడు. గమనించిన స్థానికులు హుటాహుటిన రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యం కోసం జగిత్యాల ఆసుపత్రికి తరలించారు.



సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# డేటా సెంటర్ల ఏర్పాటుకు ఏపీ అనుకూలం

**సింగపూర్ జూలై 29 (రిపబ్లిక్ న్యూస్)**

అలాగే దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని... 2026 జనవరి నాటికి ప్రారంభమయ్యే క్వాంటం వ్యాలీ ఎకో సిస్టంలో సింగపూర్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అవకాశముందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ క్వాంటం వ్యాలీ ప్రాజెక్టు ప్రయోజనాలను సింగపూర్ కంపెనీలు పొందటంతో పాటు పరిశోధనలకూ ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు వివరించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూలంగా 20కి పైగా పాలసీలను అమలు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. పారిశ్రామిక అనుకూల విధానాలతో పాటు పెట్టుబడులకు ఉన్న అవకాశాలను రౌండ్ టేబుల్ వేదికగా ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి.నారాయణ, ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.



### ఏపీ గ్రోత్ ఇంజిన్ గా విశాఖ

నగరాభివృద్ధి, వాణిజ్య సదుపాయాలు, మౌలిక వసతుల రంగాల్లో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన సింగపూర్‌కు చెందిన కెప్పెల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లిమ్ యాంగ్ వియ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. సింగపూర్ లో మూడో రోజు పర్యటనలో భాగంగా సీఎం వివిధ పారిశ్రామిక దిగ్గజ కంపెనీలతో భేటీ అయ్యారు. అమరావతి నగర అభివృద్ధిలో కెప్పెల్ భాగస్వామ్యంపై ప్రధానంగా ఇరువురి మధ్య చర్చ జరిగింది. రాష్ట్రాభివృద్ధి కోసం విశాఖను గ్రోత్ ఇంజిన్‌గా మార్చే లక్ష్యంతో ఐటీ, వాణిజ్యం, గృహ నిర్మాణ రంగాల్లో ప్రాజెక్టుల అభివృద్ధికి కెప్పెల్‌ను ఆహ్వానించారు.

### జీఐసీతో దీర్ఘకాలిక భాగస్వామ్యం లక్ష్యం

అమరావతి నగర అభివృద్ధి, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, పరిశ్రమల రంగం అభివృద్ధి, మౌలిక సదుపాయాల రంగాలలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్ ఇన్వెస్ట్ మెంట్ కార్పోరేషన్ (జీఐసీ) సంస్థ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ బ్రాన్ యోతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. జీఐసీతో దీర్ఘకాలిక భాగస్వామ్యం, స్థిరమైన పెట్టుబడులపై ప్రణాళికల రూపకల్పనపై చర్చించారు. వైద్య, విద్య, పట్టణ ప్రణాళిక, పౌర సదుపాయాలు వంటి రంగాల్లో జీఐసీ పెట్టుబడులు పెట్టేలా అనువైన వాతావరణం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆయా రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ఆపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం స్పష్టం చేశారు.

### ఫుడ్ ప్రాసెసింగ్‌పై విల్మర్ ఆసక్తి

అలాగే, విల్మార్ ఇంటర్నేషనల్ సంస్థ గ్రూప్ హెడ్ రాహుల్ కలేతో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు... సమావేశంలో ఫుడ్ ప్రాసెసింగ్, ఎడిబుల్ ఆయిల్స్, అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. రైతులకు విలువ ఆధారిత మార్కెట్‌ను కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్‌లో సహకరించాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించగా విల్మర్ టెక్నాలజీ అందుకు ఆసక్తి వ్యక్తం చేసింది.

### సింగపూర్ ప్రభుత్వం నుంచి కీలక ప్రకటన

సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనలో ఉండగానే ఆ దేశ మానవనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన చేశారు. వివిధ రంగాల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యంగా ఉండేందుకు సిద్ధంగా ఉందని ఆ దేశ ట్రేడ్ ఇండస్ట్రీ శాఖలోని మానవ వనరులు, శాస్త్రసాంకేతిక మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో ఏపీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు.

### ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం

వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధమన్న సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్ ప్రకటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలియచేశారు. ఏపీ ప్రజల తరపున సింగపూర్ ప్రభుత్వానికి, ఆ దేశ మంత్రి టాన్ సీ లెంగ్ కు ఎక్స్ వేదికగా సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ సుస్థిరాభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వంతో భాగస్వామిగా ఉండడానికి సింగపూర్ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషదాయకమని అన్నారు. వివిధ రంగాల్లో ఏపీ-సింగపూర్ కలిసి పని చేయడానికి టాన్ సీ లెంగ్ తో జరిపిన చర్చలు బాటలు వేశాయని సీఎం పేర్కొన్నారు.

### మంత్రి లోకేశ్ సమక్షంలో టెజరాక్ట్, యూట్యూబ్ అకాడమీలతో ఎంఓయూ

ఆంధ్రప్రదేశ్ లో సృజనాత్మక ఆర్థిక వృద్ధి కోసం క్రియేటర్ అకాడమీని స్థాపించడానికి రెండు ప్రధాన సంస్థలతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఏపీ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్ షాంగ్రీలా హోటల్ లో జరిగిన కార్యక్రమంలో టెజారాక్ట్ ప్రెసిడెంట్ తేజ ధర్మ, వైస్ ప్రెసిడెంట్-ఏపీఏసీ గౌతమ్ ఆనంద్, ఏపీ ప్రభుత్వం ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్ ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సృజనాత్మక కంటెంట్ తయారీ కోసం ఏపీ ప్రభుత్వం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేస్తుంది. పాఠ్యాంశాలు, శిక్షణా కార్యక్రమాలకు గూగుల్ సంస్థ వనరులు, సాంకేతికత, నైపుణ్యాలను అందించనుండగా, టెజారాక్ట్ సంస్థ ఫిజికల్ సెటప్, నిర్వహణ, రోజువారీ

# పెహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకున్నాం

**జూలై 29 (రిపబ్లిక్ న్యూస్)**

జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్ లో పర్యాటకులను ఉగ్రవాదులు మతం అడిగి మరీ కాల్చి చంపారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్ సభలో వెల్లడించారు. ఇది అత్యంత దారుణమని ఆయన వ్యాఖ్యానించారు. ఉగ్రదాడి జరిగిన వెంటనే భద్రతాబలగాలు అప్రమత్తమయ్యాయని, ఉగ్రవాదుల కోసం వేట ప్రారంభించడంతో పాటు వారు దేశం దాటకుండా ఎక్కడికక్కడ చర్యలు చేపట్టాయని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పై లోక్ సభలో చేపట్టిన చర్చలో హోంమంత్రి అమిత్ షా ఈ రోజు మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రవాదులను తుదముట్టించేందుకు 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టినట్లు వివరించారు. ఈ నెల 22న ఉగ్రవాదుల ఆచూకీ తెలిసిందని, దాచిగామ్ సమీపంలోని మహదేవ్ కొండల్లో ఉగ్రవాదులు దాక్కున్నట్లు గుర్తించామని చెప్పారు. దీంతో మహదేవ్ కొండల్లో గాలింపు చర్యలు చేపట్టి పహల్గామ్ ఉగ్రదాడి



సూత్రధారి సులేమాన్ షా తో పాటు ముగ్గురు ఉగ్రవాదులను మన బలగాలు హతమార్చాయని వివరించారు. ఈ క్రమంలోనే తన ప్రసంగానికి పదే పదే అడ్డువస్తున్న ప్రతిపక్ష ఎంపీలకు అమిత్ షా చురకలంటించారు. సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ను ఉద్దేశించి.. 'ఉగ్రవాదుల మతం చూసి బాధపడొద్దు' అంటూ కౌంటర్ ఇచ్చారు. పాకిస్థాన్ ను వెనకేసుకు వస్తే మీకు ఏమొస్తుందంటూ ప్రతిపక్ష ఎంపీలను నిలదీశారు. పాకిస్థాన్ తో మీరు చర్చలు జరుపుతారా అని నిలదీశారు. కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం ఇటీవలి వ్యాఖ్యలను గుర్తుచేస్తూ.. పాక్ ను రక్షిస్తే మీకు ఏమొస్తుందని ప్రశ్నించారు. ఉగ్రవాదులు పాకిస్థాన్ కు చెందిన వారేనని తాము వెల్లడిస్తే ఆధారమేంటని చిదంబరం ప్రశ్నిస్తున్నారని షా గుర్తుచేశారు. ఉగ్రవాదుల దగ్గర పాకిస్థాన్ లో తయారైన చాక్లెట్లు దొరికాయని షా తెలిపారు. ప్రతిపక్ష ఎంపీలు పాకిస్థాన్ ను ఎందుకు వెనకేసుకు వస్తున్నారని హోంమంత్రి నిలదీశారు. పహల్గామ్ ఉగ్రవాదులను మట్టుబెడితే దేశ ప్రజలతో పాటు ప్రతిపక్ష నేతలూ హర్షం వ్యక్తం చేస్తారని తాము భావించినట్లు అమిత్ షా పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం ప్రతిపక్ష ఎంపీల ప్రశ్నలు, చర్చలో వారి ప్రవర్తన చూస్తుంటే ఉగ్రవాదులను తుదముట్టించడం వారికి ఎలాంటి సంతోషాన్ని కలిగించలేకపోయినట్లు తెలుస్తోందని అమిత్ షా ఆరోపించారు.

# ప్రజల సంక్షేమం కోసమే ప్రజా పాలన చేపట్టాం

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క**

**మంత్రులతో కలిసి రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఉప ముఖ్యమంత్రి**

**తాండూరు,జూలై 29 (రిపబ్లిక్ న్యూస్)**

ప్రజా సమస్యల పరిష్కరించడం ప్రజా ప్రతినిధి లక్ష్యం, లక్షణమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం తాండూర్ నియోజకవర్గంలో పలు సంక్షేమ అభివృద్ధి శంకుస్థాపనలు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఐటీ భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు శాసనసభ్యులు భయ్యాని మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందనెల్లి జిపిఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సభలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ.... ప్రజా సమస్యలు, బాధలను అర్థం చేసుకొని ప్రజా పాలనను చేపట్టడం జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాల్లో చేపట్టని పనులన్నింటిని పెద్ద మొత్తంలో నిధులను కేటాయించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇంకా భవిష్యత్తులో అధిక నిధులను కేటాయిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డు లేని అర్హులైన పేదవారికి కార్డులను అందిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో కోటి 20 లక్షల కుటుంబాలకు గాను 95 లక్షల



కుటుంబాలకు రేషన్ కార్డులను అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇండ్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణాల నిమిత్తం ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతగా 3500 మంజూరు చేస్తూ, ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారుడికి 5 లక్షల చొప్పున దంగదును జమ చేయడం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవాడికి వైద్య సదుపాయి నిమిత్తం ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల రూపాయలను అందించడం జరుగుతుంది ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబాల పిల్లలు ఉన్నత చదువులు చదువుకునేందుకు వీలుగా 25 ఎకరాల్లో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇలాంటి పాఠశాలలు భవిష్యత్తు తరాలకు ఎంతగానో దోదపడుతుందని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యా వ్యవస్థను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం నిన్నేం తీసుకుందని ఆయన అన్నారు.

అలగే పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... సంక్షేమ కార్యక్రమాలు పొందేందుకు రేషన్ కార్డు ఎంతగానో దోదపడుతుందన్నారు. రేషన్ కార్డులు ఉన్నవారికి సన్న రకం బియ్యం పొద్దు తారని, దీనివల్ల ఎంతమంది పేదలు లబ్ధి పొందుతారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రతి అరుడైన పేదవారికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో 75 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు రుణమాఫీని చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వికారాబాద్ నుండి తాండూర్ వరకు 63 కోట్ల వ్యయంతో రోడ్ల నిర్మాణాలకు నాంది పలకడం జరిగిందని మంత్రి సందర్భంగా తెలిపారు.

వికారాబాద్ జిల్లాలో కొత్తగా 22,503 రేషన్ కార్డులు ఇస్తూ 71 వేల మందికి లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. తాండూర్ నియోజకవర్గం లో కొత్తగా 7,043 కార్డులు మంజూరు కాగా దీనితో 22,292 మంది కి లబ్ధి చేకూరుతుంది.

ఇలా బషీరాబాద్ లో 706, పెద్దెముల్ లో 1939, తాండూరు మండలం మరియు మున్సిపల్ లో 3315,యాలాలలో 1083 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, డిసిసిబి చైర్మన్ సత్తయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, జిల్లా అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాల పీఎం శ్రీ పాఠశాలగా ఎంపిక






**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 29, (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఏపీ మోడల్ పాఠశాల పీఎం శ్రీ పాఠశాలగా ఎంపికైన సందర్భంగా పాఠశాలలో ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత్ర రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిఎం శ్రీ పథకం కింద ఓర్వకల్లు ఏపీ మోడల్ పాఠశాలను ఎంపిక చేయడం సంతోషంగా ఉందని వర్షం వ్యక్తం చేశారు, అనంతరం పాఠశాల పరిసరాలు, తరగతి గదులను విద్యార్థులు సంబంధించిన తదితర అంశాలను ఎమ్మెల్యే గౌరు చరిత్ర రెడ్డి పరిశీలించారు, ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్, ఎంపీడీఓ, ఏపీ మోడల్ పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు విద్యార్థులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఇంటికి యోగాను తీసుకువెళ్లండి

### రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మాధవ్

**కర్నూలు ప్రతినిధి జులై 29 (రిపబ్లిక్ న్యూస్)**



ప్రతి ఇంటికి యోగ సాధనను తీసుకువెళ్లేలా రాష్ట్ర యోగ సంఘం కృషి చేయాలని ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఏపీ బీజేపీ అధ్యక్షుడు కర్నూలు పర్యటన నేపథ్యంలో రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి, యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యవర్గ సభ్యుడు అవినాష్ శెట్టి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో యోగాకు మంచి ప్రాచుర్యం కలిగిందంటే కేవలం ప్రధానమంత్రి మోడీతో సాధ్యమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చరిత్ర సృష్టించేలా విశాఖపట్నం వేదికగా యోగ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి అనేక రికార్డులను సాధించిందన్నారు. యోగ ఆంధ్ర విజయవంతంలో రాష్ట్ర యోగ సంఘం తో యోగ సంస్థలు కీలక పాత్ర పోషించాయి అన్నారు. అనంతరం యోగ సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి మాట్లాడుతూ యోగ అభివృద్ధికి నిరంతరం సహకారం అందిస్తామని అన్నారు. యోగాంధ్ర ఇచ్చిన స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా నగరపాలక సంస్థల పరిధిలో యోగ శిక్షకుల ను నియమించి మంచి ఆరోగ్య సమాజాన్ని నిర్మించేలా చూడాలని బిజెపి అధ్యక్షుడు మాధవ్ ను అవినాష్ శెట్టి కోరారు.

## స్వతంత్రం కోసం కృషిచేసిన మహా వ్యక్తి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

**కర్నూలు ప్రతినిధి జులై 29( రిపబ్లిక్ న్యూస్)**



భారతదేశానికి స్వాతంత్రం కోసం మొట్టమొదటగా కృషి చేసిన వ్యక్తి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ అన్నారు. మంగళవారం కర్నూలు నగరంలోని హార్ట్ అండ్ బ్రిన్ సెంటర్ నందు ఉన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కాంస్య విగ్రహానికి రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్,ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంత ప్రజల కోసం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నిరంతరం కృషి చేశాడని అన్నారు. మన ప్రాంతానికి చెందిన ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ జీవితం అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ మరుగున పడిన ఎందరో స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రను ప్రజలకు పరిచయం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. మన భాషా,మన సంస్కృతి నీ మనమందరం కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుంటామని ఆ దిశగా రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ శ్రేణులు ముందుకు వెళ్తారని అన్నారు.

## సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం





**ఓర్వకల్లు ప్రతినిధి,, జులై 29, (రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలం తిప్పాయపల్ల గ్రామంలో సూపర్ పాలన కార్యక్రమంఘనంగా నిర్వహించడం జరిగిందిడోర్ టు డోర్ తిరిగి కరపత్రాలు ఇవ్వడం జరిగింది, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి ప్రజలకు కరపత్రాలు ద్వారా తెలియజేయడం జరిగింది, స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థి విద్యార్థులకు ఇంట్లో ఎంతమంది స్కూలుకు వెళుతున్న అంతమందికి తల్లి అకౌంట్లో డబ్బులు పడడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, బి సుధాకర్ రెడ్డి, తలుపుల వెంకటరామిరెడ్డి, మహబూబ్ బాషా, కురువ వీరేంద్ర, భాష, గపూర్, మహమ్మద్, రఫీ, రమణయ్య, కురువ సుంకన్న తదితరులు పాల్గొన్నారు

## రాత్రి వేళ గస్తీ పటిష్టం...

### లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు చేసిన కర్నూలు పోలీసులు..

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 29)**



రాత్రి గస్తీని పటిష్టం చేసి నేరాల నియంత్రణకు కృషి చేయాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కర్నూలు పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ ని పటిష్టం చేశారు. అర్ధరాత్రి దాటిన తర్వాత లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

లాడ్జిలలో ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అనుమానం వ్యక్త పరిచిన వారి వివరాలను ఆరా తీశారు. లాడ్జిలలో రాత్రి బస చేసే వ్యక్తుల గుర్తింపు కార్డులు తీసుకొని వివరాలు నమోదు చేయాలన్నారు. పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని లాడ్జీల యజమానులు పోలీసులకు సహకరించాలని సూచించారు. రాత్రి వేళల్లో ఎటువంటి నేరాలు జరగకుండా రాత్రి గస్తీని పటిష్ట చేశారు.

# బతికుండగానే చనిపోయిందంటున్న అధికారులు

## సుంకులమ్మ ఆవేదన





**కర్నూలు ప్రతినిధి జూలై 29(రిపబ్లిక్ న్యూస్)**
"బతికుండగానే చంపేశారు" అంటూ క్రిష్ణగిరి మండలం ఎర్రగుడి గ్రామానికి చెందిన చాకలి సుంకులమ్మ (53) మంగళవారం కర్నూలులో ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా,క్రిష్ణగిరి మండలంలోని ఎర్రగుడి గ్రామానికి చెందిన తాను ఇప్పటికీ బతికే ఉన్నానని, కానీ అధికారులే తనను రేషన్ కార్డులో మృతిగా చూపారంటూ కన్నీరు మున్నీరయ్యారు.సుంకులమ్మ తెలిపిన వివరాల ప్రకారం %-% "గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ కాలం నాటి నుండి నాలుగు సంవత్సరాలుగా నాకు రేషన్ అందడం లేదు. నా వద్ద 45 సంవత్సరాలుగా ఉన్న రేషన్ కార్డు సంఖ్య 2800227006. కానీ దాన్ని రద్దు చేస్తూ 'మృతులు'గా నమోదు చేశారు. బతికుండగానే చనిపోయినట్లు చెబుతుంటే అది ఎంత బాధాకరం? ఎంత హాస్యాస్పదం?" అంటూ వాపోయారు.
తనకు ఎవరూ లేరని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవీ అందడం లేదని ఆమె తెలిపారు. వృద్ధాప్య పింఛన్ కూడా ఆపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాసిల్దార్ కు,జిల్లా అధికారులకు సమస్యను విన్నవించినా పట్టించుకోలేదన్నారు. "ఎన్నికల్లో ఓటు వేశాను అని , కానీ బతికుండగానే చనిపోయినట్లు రికార్డుల్లో చూపించడమేమిటి?" అని నిలదీశారు.
తన సమస్యపై న్యాయం చేయాల్సిందిగా సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు లోకేష్, టీజీ భరత్‌లను కోరారు. లేనిపక్షంలో చివరికి తాను ఆత్మహత్యకు కూడా సిద్దపడతానని తీవ్రంగా హెచ్చరించారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, ప్రతినిధి జూలై 29(రిపబ్లిక్ న్యూస్)**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.
మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చేసే కార్యక్రమం అయినప్పటికీ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణను అత్యంత జాగ్రత్తగా చేయాల్సి ఉంటుందని తెలిపారు. షామియానా, ఆహ్వాన పత్రికల ముద్రణ తదితర ఏర్పాట్లతో పాటు ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లను చూసుకోవాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు.. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు, ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని కర్నూలు ఆర్డీవో ను ఆదేశించారు. కర్నూలు ఆర్డీఓ తో సమన్వయం చేసుకొని కార్యక్రమ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని కర్నూలు రూరల్, అర్బన్, కల్లూరు తహసిల్దార్ లను ఆదేశించారు.. అన్ని శాఖల నుండి ప్రభుత్వ పథకాల వివరాలను తీసుకొని ప్రసంగం తయారు చేయాలని,



పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ఏర్పాట్లను చూసుకోవాలని సమాచార శాఖ అధికారిని ఆదేశించారు.. ఎక్కువ సేపు పిల్లలు ఎండలో నిలబడకుండా 45 నిమిషాల లోపు సాంస్కృతిక కార్యక్రమాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఈఓ ను ఆదేశించారు.. బ్యారికేడింగ్ వంటి ఏర్పాట్లతో పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ ను వేడుకలకు సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. జాతీయ పతాకావిష్కరణ, పరేడ్ నిర్వహణకు పోలీస్ శాఖ ఏర్పాట్లను చేయాలన్నారు.. పెరేడ్ గ్రౌండ్స్ లో త్రాగు నీటి ఏర్పాట్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. ఫస్ట్ ఎయిడ్ కిట్, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని డీఎంహెచ్ఓ ను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ని ఆదేశించారు.. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తున్న వారికి ప్రశంసా పత్రాలు అందజేసేందుకు ఆగస్టు 10 వ తేదీ లోపు వ పేర్లను డిఆర్ఓ కు పంపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
డిఆర్డిఎ, డ్వామా, హౌసింగ్, వ్యవసాయ శాఖ, డిఎంహెచ్ఓ, సర్వ శిక్ష అభియాన్, ఇరిగేషన్, అటవీ శాఖ, పోలీస్, డిటిసి, డిఎస్ఓ లు ప్రభుత్వ పథకాల అమలును ప్రతిబింబిస్తూ శకటాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు... అదే విధంగా ఐసిడిఎస్ పిడి, సమాచార శాఖ, పశు సంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఉద్యాన వన శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, ఏపీఎంఐపి, డిఎస్ఓ, అగ్నిమాపక శాఖ, విభిన్న ప్రతిభావంతుల శాఖ, ఈడి ఎస్సి కార్పొరేషన్, ఈడి బీసీ కార్పొరేషన్, మైనారిటీ సంక్షేమ శాఖ లు ప్రభుత్వ పథకాల అమలును ప్రతిబింబిస్తూ స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్క ఎదుగుదలకు కీలకంగా నానో యూరియ

### - ఏవో పవన్ కుమార్

**బండి ఆత్మకూరు, జులై 29, (రిపబ్లిక్ న్యూస్):-** మొక్క ఎదుగుదలకు అభివృద్ధికి నానో యూరియా కీలకంగా పని చేస్తుందని ఏవో పవన్ కుమార్ తెలిపారు. భారత ప్రభుత్వం ఆమోదించిన నానో ఎరువు ఇఫ్కో కోరమండల్ నానో యూరియాని ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ (ఎఫ్ సివో)లో కూడ భారత ప్రభుత్వం చేర్చిందనీ ఏవో వివరించారు. మంగళ వారం బండి ఆత్మకూరు మండలం, సంత జూటూరు గ్రామం నందు మండల వ్యవసాయ అధికారి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ..ఒక బాటిల్ నానో యూరియా పంటకు ఒక సంచి యూరియాతో సమానంగా పని చేస్తుందని తెలిపారు. ఐసిఎఆర్-కెవికెలు, స్థానికంగా ఉండే పరిశోధనా సంస్థలు, రాష్ట్ర వ్యవసాయ యూనివర్శిటీలు, ప్రొగ్రసివ్ ఫార్మర్స్ ఆఫ్ ఇండియా లాంటి సంస్థల సహకారంతో వీటిని 90 రకాల పంటలు,1100 ప్రాంతాల్లో పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. నానో యూరియ ఆకుల మీద పిచికారీ చేసినప్పుడు ఆకుపై



ఉండే స్టోమాటా ఇతర మార్గాల ద్వారా లోపలకి నేరుగా ప్రవేశించి, మొక్క కణాలతో సమిళితం అవుతుందన్నారు. మొక్క నరాల ద్వారా అన్ని భాగాలకు సులభంగా పంపిణీ అయిపోతుందనీ వివరించారు. వాటిని వినియోగించుని నైట్రోజన్ మొక్క జీవ పదార్థంలోని ఖాళీలో నిల్వ ఉంటుందన్నారు. అది నెమ్మదిగా విడుదలవుతూ మొక్క ఎదుగుదల, అభివృద్ధికి కీలకం అవుతుందనీ చెప్పారు. చిన్నసైజు (20-50 %అఎ%) నానో యూరియా పంటకు అందుబాటులో ఉండే సామర్థ్యం 80 శాతం పెరుగుతుందన్నారు.

**నానో యూరియా వల్ల కలిగే ప్రయోజనాలు:**
నత్రజని ఎరువుల వినియోగ సామర్థ్యాన్ని మెరుగు పరుస్తుంది, పంట ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచుతుందిన్నారు. యూరియా ఎరువు వినియోగాన్ని 50 శాతం వరకు తగ్గిస్తుందన్నారు. పంటల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తు రైతులకు లాభదాయకతను పెంచుతుందనీ తెలిపారు. పర్యావరణ అనుకూలమైనదన్నారు. అనంతరం సంత జూటూరు గ్రామంలో రైతుల సాగు చేసిన మొక్కజొన్న పంటను పరిశీలించి పంట నమోదు ప్రక్రియను ఏఓ పర్యవేక్షించారు. అవసరం మేరకు యూరియా పంపిణీ చేస్తామని రైతులు అధైర్పడవద్దని, యూరియా వినియోగం తగ్గించి సేంద్రియ వ్యవసాయం చేయాలని ఏఓ రైతులను కోరారు. వెటర్నరీ డాక్టర్ అనూష మాట్లాడుతూ రైతులు మినీ గోకులం కొరకు అప్లికేషన్లు పెట్టుకోవాలని, నేపియర్ గడ్డి జాతి విత్తనాల కొరకు స్థానిక వెటర్నరీ కార్యాలయం నందు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది సునంద ఆయేషా, టిడిపి మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, వీఆర్వో రవీంద్ర, తలారి బేగం గ్రామ రైతులు పలువురు పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఎరువుల విక్రయిస్తే లైసెన్స్ రద్దు

### ఏవో పవన్ కుమార్

**బండి ఆత్మకూరు, జులై 29, (రిపబ్లిక్ న్యూస్): -**
ఎరువులు కృత్రిమ కొరత సృష్టించిన ఎమ్మార్పీ కన్నా అధిక ధరలకు అమ్మినట్టు తెలిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం బండి ఆత్మకూరు సంత జూటూరులోని రిటైల్ ఎరువుల దుకాణాలను ఏవో ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరువులు కృత్రిమ కొరత సృష్టించి, ఎమ్మార్పీ ధర కన్నా ఎక్కువ ధరలకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుని లైసెన్స్ రద్దు చేస్తామని ఏఓ డీలర్లను హెచ్చరించారు. రసాయనక ఎరువులతో పాటు జీవన ఎరువులు, నానో యూరియా, నానో డిఏపి రైతులకు విక్రయించాలని ఏవో వారికి సూచించారు. ఆయన వెంట వ్యవసాయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## తెల్లాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఎంపిక చేయడం గర్వంగా ఉంది : పఠాన్ చెరువు ఎమ్మెల్యే



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై30రిపబ్లిక్ న్యూస్**
పటాన్ చెఱువు నియోజకవర్గం లోని తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీఎం శ్రీ పథకం ద్వారా ఉత్తమ పాఠశాలగా ఎన్నికైన శుభసందర్భంగా, దేశ వ్యాప్తంగా పీఎం శ్రీ ద్వారా ఎంపికైన పాఠశాలలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వర్చువల్ మోడ్ లో జాతికి అంకితం చేశారు. జిల్లా పరిధిలో ఉత్తమ పిఎం శ్రీ పాఠశాలగా తెల్లాపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను ఎంపిక చేయడం గర్వంగా ఉందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

# పీ4 కార్యక్రమం కింద మార్గదర్శుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**ఒకటో తేదీన పెన్షన్ల పంపిణీ కోసం సన్నద్ధం కావాలి -వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**అనంతపురం కలెక్టరేట్ , జులై 29 (రిపబ్లిక్ న్యూస్):** పీ4 కార్యక్రమం కింద మార్గదర్శుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి భవనం హాల్ నుంచి జీరో పావర్టీ పీ4 కార్యక్రమం, పెన్షన్ల పంపిణీ, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, తదితర అంశాలపై ఆయ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంచార్జి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీ4 కార్యక్రమంలో మార్గదర్శులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా స్వచ్ఛందంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పీ4 కార్యక్రమంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, జిల్లాలో ఇప్పటివరకు 18 వేలకుపైగా బంగారు కుటుంబాలను దత్తత ఇవ్వడం జరిగిందన్నారు. డిపిఓ, జిల్లా పరిషత్, డిఆర్డిఏ, మైన్స్, పరిశ్రమలు, లీగల్ మెట్రాలజీ, కాలేజీ ఎడ్యుకేషన్, ఫుడ్ ఇన్స్పెక్టర్, కమర్షియల్ టాక్స్, రెవెన్యూ, డ్రగ్స్, మెప్మా, తదితర శాఖల పరిధిలో స్టేక్ హోల్డర్లకు అవగాహన కల్పించి మార్గదర్శులను గుర్తించాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకుని మార్గదర్శుల గుర్తింపులో వెంటనే పురోగతి తీసుకురావాలన్నారు.





ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఆగస్టు 1వ తేదీన పెన్షన్ల పంపిణీ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. 1వ తేదీన ఉదయం 7 గంటలకి పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం ఒకరోజు ముందుగానే బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రా చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి బ్యాంకర్లతో మానిటర్ చేసి ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. పెన్షన్ల పంపిణీ కోసం నియోజకవర్గ, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ రావడం జరుగుతుందని, అందులో నెగటివ్ ఫీడ్ బ్యాక్ రాకుండా పెన్షన్లను పంపిణీ చేయాలని సూచించారు. సచివాలయ ఉద్యోగుల బదిలీలు అయిన నేపథ్యంలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి పెట్టి ఇబ్బంది లేకుండా పెన్షన్ల పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలను ఎలాంటి పెండింగ్ లేకుండా ప్రాధాన్యతగా పూర్తి చేయాలని ఆదేశించారు. తల్లికి వందనం ఈకేవైసీకి సంబంధించి మదర్ %ఆ% చైల్డ్ ఈకేవైసీ, తల్లికి వందనం గ్రీవెన్స్, ఏపీ సేవా సర్వీసెస్ డాష్ బోర్డు, మన మిత్ర క్యాంపెయిన్ లో పెండింగ్, సిటిజన్ ఈకేవైసీ, ఆధార్ సీడింగ్ ఫర్ వాహన్ డేటా పెండింగ్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ తక్కువగా నమోదవుతోందని, పూర్తిగా నమోదయ్యేలా దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, సిపిఓ అశోక్ కుమార్, డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పీ సీఈఓ శివశంకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిఆర్డిఏ పిడి శైలజ, మైన్స్ డిడి ఆదినారాయణ, డ్వామా పిడి సలీమ్ భాష, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, మెప్మా పిడి విశ్వజ్యోతి, జిల్లా పరిశ్రమల శాఖ జడ్ఎం శ్రీనివాసరావు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పై ముందస్తు అవగాహన కార్యక్రమం

**అనంతపురం వైద్యం, జులై 29 (రిపబ్లిక్ న్యూస్):** కురుగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మలేరియా సబ్ యూనిట్ పరిధిలో గల హెల్త్ అసిస్టెంట్ లకు జాతీయ కీటక జనిత వ్యాధుల మీద ఒక రోజు శిక్షణా శిబిరాన్ని సబ్ యూనిట్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో వర్షాలు పడినప్పుడు వచ్చే సీజనల్ వ్యాధులు అయినటువంటి డెంగ్యూ ,మలేరియా,మరియు ఇతర విష జ్వరాల వల్ల ప్రజలు అనారోగ్య బారిన పడకుండా ముందస్తు గా చేపట్ట వలసిన ఆరోగ్య సంరక్షణా కార్యక్రమాల మీద సబ్ యూనిట్ అధికారులు అవగాహన కల్పించారు. ముఖ్యంగా గ్రామాల లోని వీధుల్లో నీటి నిల్వలు ఏర్పడినప్పుడు,ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు





వున్నప్పుడు నీటి నిల్వ ల మీద దోమలు గుడ్లు పెట్టి వృద్ధి చెంది ఆ దోమల వల్ల ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా నీటి నిల్వల పై తీసుకోవాల్సిన చర్యలు, దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన చర్యలు వాటి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ సీనియర్ అధికారులు మద్దయ్య , మున్నాఫ్, సబ్ యూనిట్ సూపర్ వైజర్లు శ్రీధర్ మూర్తి, నూర్ భాష, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై డ్రగ్స్,సైబర్ నేరాలపై

## ఏపీ మోడల్ స్కూల్ లో సదస్సు నిర్వహించిన ఎస్సై రమేష్

**రామసముద్రం( రిపబ్లిక్ న్యూస్ )జులై 29** రామసముద్రం మండలం దిన్నిపల్లి సమీపంలోని ఏపీ మోడల్ పాఠశాల%ఆ%కాలేజి లో,విద్యార్థులకు డ్రగ్స్, చట్టాలపై మంగళవారం అవగాహన కల్పించారు. మహిళల రక్షణ,డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకుని చదువు చెప్పిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఫోన్ కు అలవాటు పడకండి పేస్ బుక్,ఇన్స్టాగ్రామ్, వాట్సాప్ కి జోలికి వెళ్ళకండన్నారు.ఫోన్ మంచికి వినియోగించు కోవాలన్నారు.నేను లైబ్రరీలోని పుస్తకాలు చదివి ఎస్సై అయ్యానన్నారు. మీరుకూడా లైబ్రరీలో ఉన్నపుస్తకాలకు అలవాటు చేసుకుని చదవాలన్నారు.మీరు బాగా చదివి కలెక్టర్ డాక్టర్,పోలీస్,ఇంజనీర్ లు గానోఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా,నేను కొత్తగా ఎస్సై గా బాధ్యతలు కడప జిల్లాలో బాధ్యతలు తీసుకున్నప్పుడు ఒక సంఘటన జరిగిందని మధ్య తరగతి కుటుంబంలో ఒక విద్యార్థి నాకు బండి కావాలని వాళ్ళ అమ్మని అడగ్గ ఆమె వారి భర్తకు తెలపగా ఎందుకు బండి ఉద్యోగం చేసుకొని ఉండమని చెప్పారు. ఆమాటకి తల్లి కొడుకు భోజనం చెయ్యకుండా మారం చేశారు.ఆయన వారిమాటలు చూడాలేక 2లక్షలు ఇచ్చి వాహనం





కొనివ్వడం జరిగింది. ఆయువకుడు వాహనం తీసుకొని ఫ్రెడ్స్ తో మాట్లాడి వస్తానని చెప్పి ఇంటికి వచ్చే దారిలో వాహనం ఢీకొని తలపగిలి చనిపోయారన్నారు,వారి తండ్రి నాదగ్గరకు వచ్చి నాకు తెలుసుసార్ వీడు చనిపోతారని ముందే తెలుసు అని అన్నారని విద్యార్థులకుతెలిపారు.మీరు కూడా 18 సంవత్సరాలు నిండిన తరువాత వాహనాలు నడపండి.రాష్ డ్రైవింగ్ చేయకండి తల్లి దండ్రులు కడుపుకోత మిగల్చికండన్నారు. యువత మద్యం, డ్రగ్స్ కి బానిసలు కాకండి అని అన్నారు. ఇప్పుడు వున్న ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్నదని మనం ఇంటికి చేరతమో లేదో అనే టట్టు ఉందన్నారు.మీరు కూడా మీతల్లి దండ్రులకు ఒకటే చెప్పండి లైసెన్స్, ఇన్సూరెన్స్ ప్రతి వాహనానికి కలిగి ఉండాలని చెప్పాలని విద్యార్థులకు తెలిపారు.ఫోన్ వినియోగించు వారు సైబర్ నేరగాళ్లు ఉచ్చులో పడే ప్రమాదం ఉందన్నారు. ఒకతను పెట్రోల్ బంక్ మీకు మంజూరు అయ్యిందని మీరు వెంటనే లక్షరూపాయలు వేయాలని అని చెప్పగానే డబ్బులు వేశారని అలా 5లక్షలు దాకా వేసుకొని రేపు విమానం ఎక్కి వస్తామని మీరు విమానం టికెట్ లు డబ్బులు వేయమని చెప్పారని నెల అయినా రెండునెలలు ఆరు నెలలు అయినా రాలేదు సైబర్ నేరగాళ్లతో మోసపోయాను అని బాధపడ్డారన్నారు.మా పోలీస్ వాళ్ళకే సైబర్ నేరగాళ్లు ఉచ్చులో పడి బయటపడ్డారని మాకే జరిగింది.గ్రామాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మీ తల్లి దండ్రులకు మీరు చెప్పాలన్నారు. ఎట్టిపరిస్థితిల్లో ఓ టి పి నెంబర్ చెప్పకండన్నారు. మీకు మేము ఎళ్లప్పుడూ అందుబాటులో ఉంటామని మీరు మాకు ఎప్పుడైనా ఈనెంబర్ కు కాల్ 100,108 చేయండి మేము అందుబాటులో ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ బాబు, స్కూల్ ప్రిన్సిపాల్ మునిస్వామినాయక్ ఉపాధ్యాయులు విజయలక్ష్మి,నాగరాజన్ భరత్ రెడ్డి,రాజేష్, ఖాజాఫీర్,స్కూల్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుట్టపు మచ్చేందర్ న్యూ జెర్సీలో అభివృద్ధి మార్గాలపై ప్రముఖులతో సంభాషణ





**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై30రిపబ్లిక్ న్యూస్** జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుట్టపు మచ్చేందర్ మాట్లాడుతు..ప్రతిభను పంచుకున్న ఆత్మీయ సంఘర్షణలు %-% భారతాభివృద్ధి, తెలంగాణ భవిష్యత్తుపై సంకల్పాలు అమెరికాలోని న్యూయార్క్ %-% న్యూజర్సీ ప్రాంతాల్లో జీవితానుభవం, విజ్ఞానం, నాయకత్వ ధోరణి కలిగిన భారతీయ సంతతికి చెందిన మహోన్నత వ్యక్తులతో కలిసి కాఫీ, బ్రేక్‌ఫాస్ట్, లంచ్, సందర్భాలలో ఎంతో విలువైన చర్చలు, చింతనలు జరిపాం.ఈ సంభాషణలలో తెలంగాణ రాజకీయాలు, భారత అభివృద్ధి, యువత భవిష్యత్ పాత్ర, ప్రపంచ మార్కెట్లలో భారతీయ దౌత్యత వంటి న్యూయార్క్ లో ఓ దేవస్థానంలో ప్రత్యేక పూజ అనంతరం కలసి, భారత ఆత్మనిర్భరత దిశలో మాట్లాడాం. అంశాలు ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్న విశిష్టులు: వెనుగోపాల్ చెపూర్ %-% ఐక్యరాజ్య సమితి



రఘు శర్మ శంకరమంచి - న్యూజెర్సీ స్థాపకుడు మరియు ఛైర్మన్ తడకమల్ల ప్రవీణ్ కుమార్ ఇంట్లో కాఫీ సందర్భంగా చర్చలు %-% అమెరికా టెక్ రంగాల్లో ప్రవేశించే తెలంగాణ యువతకు అవకాశాల విశ్లేషణ

జాజుల సురేందర్ %-% మాజీ ఎమ్మెల్యే

? అభివృద్ధికి ఓటు ఎలా మార్గనిర్దేశం చేయాలో, గ్రామీణ పునర్నిర్మాణంపై శక్తివంతమైన సంభాషణ

రావు తుమ్మల న్యూయార్క్‌లో ఫ్రాంచైజ్ అధినేత

ఆదర్శ వాణిజ్యవేత్తగా ప్రపంచంలో పేరు పొందిన రావు గారితో భోజన సమయంలో గ్రామాల ఆర్థిక మూలధన అవసరాలు గురించి చర్ యువతకు గ్లోబల్ పారిశ్రామిక శిక్షణ పై చర్చ సీఏ విజయ్ కళిమిచెర్ల ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఫోరం అధ్యక్షుడు. ప్రభుత్వ ఖర్చుల పారదర్శకత, వ్యవస్థలో ఆర్థిక నియమాలపై చర్చ ఈ నాయకులు నామార్గదర్శకులు.

వారి మాటలు, విజ్ఞానం నాకు నూతన ఉత్తేజాన్ని ఇచ్చాయి.భవిష్యత్తులో ప్రజల సమస్యల పరిష్కారానికి, యువత మార్గదర్శకతకు, వారి స్ఫూర్తిని నా తోడుగా తీసుకుంటాను అని జీఎంఆర్ అన్నారు. జీఎంఆర్ ఫౌండేషన్ తరఫున మానవతా విలువలు, గ్రామీణాభివృద్ధి, నాయకత్వ వికాసం కోసం శ్రమిస్తున్న మచ్చేందర్ గారి ఈ పర్యటన ఎంతో ప్రేరణాత్మకంగా నిలిచింది

# రీ సర్వే పై రైతులకు అవగాహన కల్పించండి

## రైతు కుటుంబ సభ్యుల సమక్షంలో రీ సర్వే చేయండి

## జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



**శ్రీ సత్య సాయి ధర్మవరం, జులై 29 (రిపబ్లిక్ న్యూస్ ):** రీ సర్వే పై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం ధర్మవరం మండలం పోతులనాగేపల్లి గ్రామంలో జరుగుతున్న రీసర్వే ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఏ సర్వే నెంబర్ లో రీ సర్వే చేస్తున్నారని, రైతులు ఎవరు అని అడుగగా..సర్వే నెం. 114, 153 భూమిలో రీ సర్వే చేస్తున్నామని, పోతిరెడ్డి, వెంకటరామిరెడ్డి, పెద్దారెడ్డి అనే రైతులు అని అధికారులు బదులిచ్చారు.రైతు కుటుంబ సభ్యుల సమక్షంలో రీ సర్వే చేయాలని..ఇలా చేస్తే భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తవన్నారు. రీ సర్వే చేస్తున్న వారి పొలాల్లో సంబంధిత కుటుంబ సభ్యులందరూ రీ సర్వే పూర్తి అయ్యే వరకు అక్కడే ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, మండల సర్వేయర్ పాల్గొన్నారు.

# స్టాక్ రిజిస్టర్లు గోడౌన్ నందు నిలువలను తనిఖీ చేసిన ఆర్డీవో



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 29 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కె.బాలకృష్ణ జగ్గయ్యపేట పట్టణంలోని మన గ్రోమోర్ శ్రీ ప్రియ ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో రైతులకు అత్యవసరమైన ఎరువుల లభ్యత, ధరలు, నిల్వలపై సమగ్రంగా పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లు గోడౌన్ నందు నిలువలను తనిఖీ చేశారు. బ్లాక్ మార్కెట్ లో ఎరువులు అమ్మిన, కృత్రిమ ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటాము అని తెలియజేసారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి అమ్మినా తగిన చర్యలు తీసుకుంటామని, రైతులు యూరియా కొనడానికి వస్తే వేరే ఎరువులు తీసుకుంటే యూరియా ఇస్తామని చెప్పే దుకాణాలపై కూడా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రోజు ధరల బోర్డును బహిరంగ ప్రదర్శన చేయాలి, రైతులు నానో యూరియాను వాడేలా అధికారులు, డీలర్లు ప్రోత్సహిం చాలి అని ఆదేశించారు. డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనది అని తెలియజేశారు, రైతులు ఎరువులకు సంబందించిన సమస్యలకు కంట్రోల్ రూమ్ నెంబర్ 7893053534 కు తెలియజేయాలి. ఈ తనిఖీలో నందిగామ వ్యవసాయ సహాయ సంచాలకులు (%AD Agriculture%), జగ్గయ్యపేట తహసీల్దార్ జగ్గయ్యపేట, %AO% అగ్రికల్చర్ జగ్గయ్యపేట పాల్గొన్నారు.

# మహానంది కుటుంబానికి అండగా ఉంటాం..

## వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వై ప్రదీప్ రెడ్డి





**మంత్రాలయం30( రిపబ్లిక్ న్యూస్):-** మంత్రాలయం మండలం చిలకలడోణ గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త బోయ మహానంది (46) మంగళవారం రాత్రి హాలహార్వి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డి, మార్గమధ్యంలో మరణించారు.ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి మహానంది మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, బాధిత కుటుంబానికి రాంపురం రెడ్డి సోదరుల కుటుంబం అండగా ఉంటుందని మనోధైర్యాన్ని నింపారు. అనంతరం ప్రదీప్ రెడ్డి తక్షణ ఆర్థిక సహాయం క్రింద 20వేల రూపాయలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

# విలేకరులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కై వినతి పత్రం అందజేత.



**రాయికల్.జూలై 29. ( రిపబ్లిక్ న్యూస్)** విలేఖరులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కై రాయికల్ మండల తహాశీల్దార్ కు విలేకరులు మంగళవారం వినతి పత్రం అందజేశారు.రాయికల్ పట్టణములో డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయాయి లబ్దిదారుల ఎంపిక కూడ జరుగలేదు, గత అనేక సంవత్సరాల నుండి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి అనేక సమస్యల పరిష్కకర దిశగా పనిచేస్తున్న జర్నలిస్ట్ లకు డబుల్ బెడ్ రూమ్ నిర్మయించిన స్థలం మరియు దాని పరిసరాలలో ఉన్న రెండు ఎకరాల విస్తీర్ణం గల భూమిని జర్నలిస్ట్ కాలనీ కి కేటాయించి ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు గా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న అసంపూర్తి నిర్మాణ సముదాయాన్ని పూర్తిచేసి సీనియారిటీ ప్రాతిపదికన మరియు అర్హత ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇండ్లను విలేకరులకు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వర్కింగ్ జర్న లిస్ట్ అసోసియేషన్ రాయికల్ శాఖ మండల ప్రెస్ క్లబ్ సభ్యులు సయ్యద్ రసూల్మహమ్మద్ షాకిర్చింతకుంట సాయికుమార్దుగ్యాల రామపతి రావు మాలావత్ వెంకటేష్ పడాల రమేష్కల్లెం శ్రీనివాస్ఇమ్మడి విజయ్ కుమార్-సిర్ప సంతోష్ గంట్యాల ప్రవీణ్.యాచమనేని కిరణ్ రావు తదితరులు పాల్గొన్నారు

# సింగూర్ ప్రాజెక్టులోకి 2450 క్యూసెక్కుల వరద.. నీరు



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై30రిపబ్లిక్ న్యూస్** అందోల్ నియోజకవర్గం పుల్కల్ మండల కేంద్రంలో సింగూర్ ప్రాజెక్టులోకి సోమవారం ఉదయం 2450 క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతోందని ఏఈ జాన్ స్టాలిన్ తెలిపారు. ప్రాజెక్టు నుంచి 633 క్యూసెక్కుల ఔట్ ఫ్లో నమోదవుతోంది. ఇందులో ఎడమ కాలువకు 60 క్యూసెక్కులు, తాలేల్మాకు 33 క్యూసెక్కులు, హెచ్ఎండబ్ల్యూఎస్కు 80 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 70 క్యూసెక్కులు విడుదలవుతున్నాయి. 390 క్యూసెక్కులు నీటి ఆవిరి రూపంలో నష్టపోతున్నాయని ఆయన పేర్కొన్నారు.

# కృష్ణా నదికి భారీ వరద దృష్ట్యా

## రెవిన్యూ డివిజనల్ అధికారి అధికారులకు ఆదేశాలు జారీ

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 29 (రిపబ్లిక్ న్యూస్)**ఎగువ ప్రాజెక్టుల నుండి భారీగా వరదలు వస్తున్నందున, పులిచింతల ప్రాజెక్టు నుండి ప్రకాశం బ్యారేజీకి వరద నీరు విడుదలవుతోంది. 30-07-2025, మధ్యాహ్నం నాటికి వరద నీరు ప్రకాశం బ్యారేజీకి చేరుకుంటుందని భావిస్తున్నారు. నందిగామ డివిజన్ పరిధిలో గల కృష్ణా నది ప్రవాహ సంబంధిత అధికారు లందరికీ కృష్ణా నది పరిసర గ్రామాల ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడమైనది.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
బుధవారం 30 జూలై 2025

# ఉచిత మెగా వైద్య రక్తదాన శిబిరం పోస్టర్ ఆవిష్కరించిన జనసేన నాయకులు



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 29 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణం, విజయవాడ రోడ్డు లోని జనసేన పార్టీ కార్యాలయం ఆవరణ నందు ఆగష్టు 2వ తేదీన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను జన్మదినం పురస్కరించుకొని ఏర్పాటు జగ్గయ్యపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య రక్తదాన శిబిరం పోస్టర్ ఆవిష్కరించిన జనసేన నాయకులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆగష్టు 2 వ తేదీన జగ్గయ్యపేట పట్టణంలో ని బస్ స్టాండ్ సెంటర్ లోని ఉక్కు కళా వేదిక హాల్ నందు విజయవాడ బెస్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య రక్తదాన శిబిరం అలాగే, విజయవాడ పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరం నందు గుండె, నరాల, ఊపిరితిత్తులు, ఎముకలు జనరల్ మెడిసిన్ డాక్టర్లచే వైద్య సేవలు అందించబడును అని, అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేయబడు నని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నియోజకవర్గ పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



**ఎన్టీఆర్ జిల్లా మైలవరం ప్రతినిధి, జులై 29 (రిపబ్లిక్ న్యూస్)**
మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తండ్రి గరయినా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హెూం శాఖ వ్యవసాయ మాజీ మంత్రి వర్యులు వసంత నాగేశ్వరరావు 79 వ జన్మదిన వేడుకలు మైలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నందు మైలవరం పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మైలవరం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఘనంగా వసంత జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్ట్ సంఘ జాతీయ నాయకులు మీరాహుస్సేన్ ఖాన్.**





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 29 (రిపబ్లిక్ న్యూస్)** పెద్దయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హెూం శాఖ మంత్రి వసంత నాగేశ్వరరావు జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ది న్యూ ఇండియన్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు పి.మీరాహుస్సేన్ ఖాన్. జర్నలిస్టులు పఠాన్ సైదాఖాన్, అన్నవరపు చంద్రశేఖర్, రాజా హనుమంత రావు, అధ్యాపకు లు షేక్ అదాం షఫీ, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మైలవరం ఎంఎల్ఏ వసంత కృష్ణప్రసాదును మర్యాద పూర్వకంగా కలిశారు.

# విద్యార్థులకు యూనిఫాం అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 29 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలోని మిట్టగూడెంలో గల జిల్లా పరిషత్ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న ఆర్థికంగా వెనుకబడిన 52 మంది విద్యార్థినులకు యూనిఫారా లను జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా బహుకరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రత్యేక అతిథిగా పాల్గొని విద్యార్థులకు యూనిఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు విద్యలో ప్రోత్సాహం లభించాలి. సమాజంలో ప్రతి ఒక్కరూ చదువుతో ఎదగాలని మనందరి ఆకాంక్ష. ఇలాంటి సేవా కార్యక్రమాలు పేద విద్యార్థులకు ఎంతో దోహదం చేస్తాయి అనిఅన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అని పేర్కొన్నారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా మాట్లాడుతూ "విద్యార్థుల భవిష్యత్ కోసం చిన్న సహాయం చేసినందుకు సంతోషంగా ఉంది. ప్రతి విద్యార్థి చదువులో మెరుగై సమాజానికి ఉపయోగపడాలని నా ఆకాంక్ష" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు, కౌన్సిలర్ గొట్టే నాగరాజు, గింజుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అస్థా హాస్పిటల్ ను ప్రారంభించిన తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 29 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం రామన్నపేట రోడ్డు పాత బైపాస్ నంది విగ్రహం సమీపంలో మంగళవారం నాడు నూతనంగా ఏర్పాటుచేసిన అస్థా హాస్పిటల్ ను మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి కూటమి నేతలతో కలిసి ప్రారంభించి అస్థా హాస్పిటల్ యాజమాన్యం సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



## ముప్పాళ్ళ గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం బాలికల పాఠశాలలో

# పిఎం శిలాఫలక ఆవిష్కరణ చేసిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 29 (రిపబ్లిక్ న్యూస్)**
చందర్లపాడు మండలం, ముప్పాళ్ళ గ్రామంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం బాలికల పాఠశాలలో ఇటీవల జరిగిన ఒక ముఖ్యమైన కార్యక్రమం స్థానికుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జిల్లా అధికారులు, స్కూల్ కమిటీ సభ్యులు కూటమి నేతలతో కలిసి పిఎం శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రగతిశీలచర్యలకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ గురుకుల పాఠశాలను సందర్శిం చిన సందర్భాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి పాఠశాలలోని ప్రతి విభాగాన్ని స్వయంగా తిరిగి పరిశీలించి, విద్యార్థిను లతో సంభాషించారని, వారి విద్యా అవసరాలు, సౌకర్యాలపై ఆసక్తిగా చర్చించారని ఆమె తెలిపారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థినులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారని ఆమె వివరించారు. పిఎం శిలా ఫలక ఆవిష్కరణ కార్యక్రమం ఈ పాఠశాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక గుర్తింపు లభించి న సందర్భంగా జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా గురుకుల పాఠశాలలో విద్యా నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు, ఆధునిక సౌకర్యాలను అందించేందుకు కృషి చేస్తామని సౌమ్య హామీ ఇచ్చారు. ఈ సందర్భం గా, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, సమాజంలోని అట్టడుగు వర్గాల విద్యార్థులకు సమాన అవకాశా లు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆమె పునరుద్ఘాటిం చారు. ఈ కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, గ్రామ సర్పంచ్, జిల్లా అధికారు లు, స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిను లు కూటమి నేతలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సందర్శనతో పాఠశాలకు లభించిన ప్రాధాన్యతను, అలాగే పిఎం శిలాఫలక ఆవిష్కరణతో విద్యా రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని పాల్గొన్నవారు ఆనందం వ్యక్తం చేశారు.

# ముప్పాళ్ళ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 29 (రిపబ్లిక్ న్యూస్)**
చందర్లపాడు మండలం, ముప్పాళ్ళ గ్రామంలో మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, గ్రామ సర్పంచ్‌తో కలిసి ఎస్సీ కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు కరపత్రా లను అందజేశారు. ఈ సందర్భం గా ఆమె కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.
ఈ గ్రామంలో షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ నేపథ్యంలో, తంగిరాల సౌమ్య ఎస్సీ కాలనీలోని ప్రజలతో సమావేశ మై, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ఆమె ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేస్తూ, ఎన్టీఆర్ విద్యోన్నతి, ఆర్థిక సహాయ పథకాలు ఎస్సీలకు అందుబా టులో ఉన్న ఉచిత కోచింగ్ సౌకర్యాల గురించి తెలియ జేశారు. అంబేద్కర్ స్టడీ సర్కిల్ ద్వారా యూపీఎస్సీ, ఏపీపీఎస్సీ, బ్యాంక్ పరీక్షలు వంటి పోటీ పరీక్షలకు ఉచిత



శిక్షణ అందిస్తున్న విషయాన్ని ఆమె ప్రత్యేకంగా హైలైట్ చేశారు. అలాగే, సామాజిక న్యాయం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, అస్పృశ్యత నిర్మూలనకు సంబంధించిన చట్టాల అమలు, ఎస్సీ/ఎస్టీలపై జరిగే అత్యాచా రాల నివారణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సెషన్స్ కోర్టుల గురించి కూడా వివరించారు. సౌమ్య మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమా నికి కట్టుబడి ఉంది. ముఖ్యంగా ఎస్సీ సామాజిక వర్గాల అభివృద్ధి కోసం అనేక పథకాల ను అమలు చేస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఈ పథకాల గురించి అవగతం చేసి, వారు వీటిని సద్వినియోగం చేసుకునేలా చేయడమే మా లక్ష్యం," అని అన్నారు. గ్రామ సర్పంచ్ స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రభుత్వ పథకాలను గ్రామస్థులకు చేర వేయడంలో సహకరించారు. ఈ కార్యక్రమం ద్వారా ఎస్సీ కాలనీ ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకుని, వాటినిఉపయోగించుకునేందుకు ఆసక్తి చూపారు.
"సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో మరియు పారదర్శక పాలనను ప్రోత్సహిం చడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ కార్యక్రమం గ్రామస్థులకు సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించడమే కాకుండా, స్థానిక నాయకత్వం ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేసింది. తంగిరాల సౌమ్య చొరవతో గ్రామంలో సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడే ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, గ్రామ సర్పంచ్, కూటమి నేతలు, మండల గ్రామ తెదేపా నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చట్ట ఉల్లంఘనపై కఠిన చర్యలు

## నందిగామ పట్టణంలో మత్తు మందుల విక్రయాలపై మెడికల్ షాప్‌లకు పోలీసుల హెచ్చరిక

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 29 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలోని మెడికల్ షాప్ యజమానులకు నేడు (తేదీ: 29-07-2025) ఒక అవగాహన హెచ్చరిక సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం కమీషనర్ ఆఫ్ పోలీస్, ఎన్టీఆర్ జిల్లా, రాజశేఖర్ బాబు ఐ పి యస్ ఆదేశాల మేరకు, డి సి పి రూరల్ మహేశ్వరరాజు ఐ పి యస్ మార్గదర్శకత్వంలో, ఏ సి పి నందిగామ తిలక్ ఏ బి పర్యవేక్షణలో, సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.వి.వి.యల్. నాయుడు హాజరుతో, సబ్ ఇన్‌స్పెక్టర్ అభిమన్యు నేతృత్వంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మెడికల్ షాప్ యజమానులను ఉద్దేశించి మాట్లాడుతూ"డాక్టరు ప్రిస్క్రిప్షన్ లేకుండా నార్కోటిక్ లేదా సైకోట్రోపిక్ మత్తు మందుల విక్రయం పూర్తిగా చట్ట విరుద్ధం. ఈ రకమైన మందుల దుర్వినియోగం యువతను వ్యసనానికి లోనుచేస్తోంది. ఇది వారి భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదం ఉంది. కొన్ని చోట్ల



నిర్లక్ష్యంగా విక్రయాలు జరుగు తున్నట్టు సమాచారం ఉంది. అటువంటి వాటిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తాము." అని హెచ్చరించారు.
యన్ డి పి యస్ చట్టం కింద ఇలాంటి చట్ట ఉల్లంఘనలపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పోలీసు శాఖ స్పష్టంగా హెచ్చరించింది.



ఈ సందర్భంగా ఎస్ఐ అభిమన్యు మాట్లాడుతూ "యువతను వ్యసనాల నుండి కాపాడటం మన సమాజ బాధ్యత. ఈ రకమైన చట్ట వ్యతిరేక చర్యలు జరిగితే, పోలీసు శాఖ ఖచ్చితం గా స్పందించి, చర్యలు తీసు కుంటుంది. ఇది శ్రేయస్సు, భద్రతా దృక్పథంలో చేపట్టిన ముందస్తు జాగ్రత్త చర్య" అని వివరించారు.

# మత్తు ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నందిగామ పోలీసు శాఖ

**విద్యార్థులకు వివిధ రకాల మత్తు పదార్థాలు, అవి ఆరోగ్యంపై కలిగించే ప్రభావం పై వివరణ:**




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 29 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలోని చైతన్య డిగ్రీ కాలేజ్ ప్రాంగణంలో ఈ రోజు 29 జూలై 2025న నందిగామ పోలీసులు నిర్వహించిన మత్తు ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం యువతలో చైతన్యం నింపింది. ఈ కార్యక్రమం ఏ సి పి, ఏ. బి. జి. తిలక్ సూచనలు మేరకు, సి ఐ వై. వి. వి. యల్. నాయుడు ప్రత్యక్ష పర్యవేక్షణలో, యస్ ఐ బాదావతు అభిమన్యు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ రకాల మత్తు పదార్థాలు, అవి ఆరోగ్యంపై కలిగించే శారీరక, మానసిక దుష్పరిణా మాలు, కుటుంబాలు సమాజం పై చూపే ప్రభావాలు గురించి వివరించారు. యన్ డి పి యస్ చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు, కేసుల దర్యాప్తులో ఉపయోగిం చే సాంకేతిక అంశాలు, పోలీసు లకు సమాచారాన్ని ఎలా ఇవ్వాలో కూడా విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పోలీసులు విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా ఉండాలని, మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ఉండాలని ప్రేరేపించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ సందేహాలను వివరించారు. మత్తు ద్రవ్యాల భయంకర ప్రమాదాలను తెలుసుకుని, తమ జీవితాల్లో వాటికి చోటు ఇవ్వనని స్పష్టంగా వెల్లడించారు.

## ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించేలా

# ప్రజా కళాకారులు ప్రజల్ని జాగృత పరచాలి

**ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు జి.వి.రంగారెడ్డి**



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 29 (రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం సిఐటియు కార్యాలయంలో ఇక్కడ 'ప్రజాకవి' వడ్లమూడి నాగేశ్వర రావు 101 వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సీనియర్ కళాకారుడు దామోదర అధ్యక్షతన జరిగింది. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటూ ప్రజా కళలు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేలా ప్రజానీకాన్ని చైతన్య పరచటానికి దోహదపడాలన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం ప్రస్తుత అతి ముఖ్య కర్తవ్యాలుగా భావించా లని కళాకారులకు సూచించారు. ప్రజానాట్య మండలి జిల్లా సహాయ కార్యదర్శి పంబి వెంకటేశ్వర రావు ప్రసంగిస్తూ కళాకారులకు గుర్తింపు కార్డులు ప్రదర్శనల బకాయిలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మండలంలో వివిధ ప్రాంతాల నుండి కళాకారులు హాజరయ్యారు. తొలుత "అర్జెంటు కవి" వడ్లమూడి నాగేశ్వరరావు చిత్రపటానికి రంగారెడ్డి పూలమాలవేసి, అనంతరం కళాకారులందరూ పూలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దామోదర్ కన్వీనర్ గా ఏడుగురితో ప్రజానాట్య మండలి నందిగామ మండల కన్వీనింగ్ కమిటీ ఏకగ్రీవంగా ఏర్పడింది. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు పాల్గొన్నారు.



## గంజాయి రవాణా చేస్తూ ఒడిశా
## పోలీసులకు చిక్కిన కుప్పం శాంతిపురం మండలం,టీడీపీ కార్యకర్త , బిసి రెడ్డప్ప

**కుప్పం (రిపబ్లిక్ న్యూస్) జూలై 29**




చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం కనమాకుల పల్లె గ్రామానికి చెందిన బి.సి. రెడ్డప్ప ను అరెస్ట్ చేసిన ఒడిశా పోలీసులు

ఒడిశా గంజాం జిల్లా బెర్హంపురంలో రెడ్డప్ప లారీ తనిఖీ.. మినీ లారీ తో సహా 50 కిలోల గంజాయి స్వాధీనం

గత కొన్నేళ్లుగా కుప్పం నియోజకవర్గం పరిధిలో గంజాయి వ్యాపారం నిర్వహిస్తున్నట్లు విచారణలో వెల్లడి

## నవాంద్గి - హల్కొడ రోడ్డు పనులు ప్రారంభం

### ఎమ్మెల్యే కు ప్రతేక కృతజ్ఞతలు తెలిపిన సరిహద్దు గ్రామాల ప్రజలు

**బషీరాబాద్ జులై 29 (రిపబ్లిక్ న్యూస్)**



తెలంగాణ- కర్ణాటక సరిహద్దు గ్రామలైన నావంద్గి -హల్కొడ గ్రామాల మధ్య లింక్ రోడ్డు పనులు తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో రూ కోటి రూపాయలతో 1.2 కిలోమీటర్స్ గల రోడ్డు పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. ఎన్నో సంవత్సరాలు గా తెలంగాణ కర్ణాటక సరిహద్దు గ్రామాలైన బషీరాబాద్, నవాంద్గి, హల్కొడ, పోతుగంటీ, జెట్టుర్, వెంకటాపూర్ నుడిగింది గ్రామ ప్రజలు తెలంగాణ-కర్ణాటక కు రాకపోకల విషయం లో రోడ్డు లేక అనేక ఇబ్బందులు పడేవారు. ఎమ్మెలే మనోహర్ రెడ్డి చొరవతో రోడ్డు పనులు ప్రారంభం కావడం తో సరిహద్దు గ్రామాల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## రాయికల్ లో జోరు వానలో
# నాగుల చవితి వేడుకలు







**రాయికల్. జూలై 29.( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో భక్తిశ్రద్ధలతో మంగళవారం రోజున ప్రజలు నాగుల చవితి పండుగలను అత్యంత విశేషంగా జరుపుకున్నారు. నాగుల చవితి పండగ పురస్కరించుకొని రాయికల్ నగరంతో పాటుగా మండలంలోని గ్రామ ప్రజలు అన్ని ప్రముఖ ఆలయాల్లో ఉన్న పుట్టలో పాలు పోసి ప్రజలు తమ ఇష్ట దైవానికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. చెన్నకేశవ పంచముఖ లింగేశ్వర సూర్యనారాయణ స్వామి దేవాలయం ( గుడికోట). శివాలయం టెంపుల్. ఆలయ అర్చకులు విశిష్టతను ప్రజలకు వివరించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# డిప్యూటీ సీఎం పర్యటనలో ప్రోటోకాల్ రగడ..!

### -ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో కనిపించని చీఫ్ విప్ మహేందర్ రెడ్డి ఫోటో

### విద్యుత్ అధికారులపై మండిపడ్డ అభిమానులు, కార్యకర్తలు

**యాలాల జూలై 29 ( రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనలో అధికారులు ప్రొటోకాల్ పాటించడంలేదని లేదని చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అభిమానులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. మంగళవారం తాండూరు నియోజకవర్గంలో యాలాల మండలం దౌవులాపూర్ లోరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తదితరులతో కలిసి రూ.230 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనానికి శంకుస్థాపన, 6 విద్యుత్ సబ్ స్టేషన్ ల కు శంకుస్థాపనలు చేశారు.అయితే విద్యుత్ అధికారులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో చీఫ్ విప్ మహేందర్ రెడ్డి ఫోటోలు




కనిపించలేదు.దీంతో పట్నం అభిమానులు విద్యుత్ అధికారుల తీరుపై మండిపడ్డారు. దీంతో మహేందర్ రెడ్డి అభిమానులు విద్యుత్ శాఖ అధికారుల తీరుపై మండిపడ్డారు. మరోవైపు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వము ఉన్నప్పుడు తాండూర్ నియోజకవర్గంలో రోహిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి మధ్యన జోరుగా



వర్గ పోరు ఉండేది. ఇప్పుడు కూడా అదే పునరావృతము అవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి మధ్యన కూడా ఇదే పోరు జరుగుతుంది .. దీనిపై రాజకీయంలో దుమారం రేపుతుంది

## వన మహోత్సవం కార్యక్రమంలో చెట్ల పంపిణీ

### ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి వాటిని సంరక్షించాలి
### మున్సిపల్ కమిషనర్: మనోహర్ గౌడ్:





**రాయికల్. జూలై 29.( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో వనమహోత్సవం కార్యక్రమలో భాగంగా రాయికల్ మున్సిపాలిటీ నందు 12 వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో పూలచెట్లు గులాబీ, మందార పండ్ల చెట్లు జామ ఉసిరి నిమ్మ దానిమ్మ మారేడు చెట్లను ఇంటింటికీ పంపిణీ చెయ్యడం జరిగింది ఇట్టి కార్యక్రమలో శ్రీయుత మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ మరియు మేనేజర్ వెంకటి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధన మేరకు ఇంటి నిర్మాణం చేపట్టాలి

### ..మున్సిపల్ కమిషనర్ మనోహర్





**రాయికల్. జూలై 29.( రిపబ్లిక్ న్యూస్)**

ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని 6,7,10,12 వార్డులలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి,ఆన్లైన్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ కు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్స్ కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి.వెంకటి,హౌసింగ్ ఎ.ఇ పి. తిరుమల,మున్సిపల్ సిబ్బంది రజాక్,గంగారెడ్డి, అశోక్ వార్డు కమిటీ సభ్యులు మచ్చ శేఖర్, బాపురపు రాజీవ్, నాయకులు శివ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక

### ....కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

**రాయికల్.జూలై 29:( రిపబ్లిక్ న్యూస్)**



సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు అన్నారు.మంగళవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని మూటపెల్లి గ్రామంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే ఉచిత కంటి వైద్య,ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు.శిబిరంలో 84 మందికి కంటి పరీక్షలు చేయగా 12 మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యతో సహా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.రాయికల్ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు పట్టణ తో పాటు మారుముల గ్రామాల్లో విస్తరిస్తున్నామన్నారు.
లయన్స్ క్లబ్ సుమారు 2893 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్,మాజీ జడ్పీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య, ప్రధాన కార్యదర్శి బొడ్డం అంజిరెడ్డి,కోశాధికారి బెక్కం తిరుపతి, క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కట్లనర్సయ్య,జిల్లాల సూర్యం రెడ్డి, సాంబారు శ్రీనివాస్,గ్రామీణ వైద్యులు రమేష్,గ్రామ నాయకులు మంద రమేష్, ఏలేటి రాజేందర్,అరె శ్రీనివాస్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీందర్

### ఒక మార్పు అభివృద్ధికి మలుపు

**కోరుట్ల జగిత్యాల జిల్లా (రిపబ్లిక్ న్యూస్)**



ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈరోజు పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ రవీందర్ పరిశీలించారు. పలు వార్డులలో తడి చెత్త పొడి చెత్త హానికార చెత్త వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని చెప్పారు. వానాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను జేసీబీతో తొలగించారు. కాలనీల్లో రోడ్ల పక్కన పెరిగిన ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను సిబ్బందిచే తొలగించి శుభ్రం చేపించారు. రోడ్లపై అక్కడక్కడ నిలువ ఉన్న నీరుని తొలగించి భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలతో పూడ్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ , సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ ,అశోక్, జవాన్లు మరియు వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - 24 గంటలు వైద్య సేవలు అందేలా ఉన్నతాధికారులకు నివేదిక
### - పీహెచ్‌సీలో అందుతున్న సేవలపై కితాబు - జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ లలితాదేవి

**పెద్దేముల్ జూలై 22(రిపబ్లిక్ న్యూస్):**

ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వికారాబాద్ జిల్లా వైద్యాధికారిని డాక్టర్ లలితా దేవి పేర్కొన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆమె సందర్శించారు. ఈ మేరకు పలు రికార్డులు, ప్రయోగశాల, లేబర్ రూంను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ లలితాదేవి మాట్లాడుతూ.. స్థానిక ప్రజల అవసరాలను పరిగణలోకి తీసుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల పాటు సేవలందేలా ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నామని తెలిపారు. ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలను ఆమె ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో వైద్య సిబ్బంది పనిచేయాలని సూచించారు. ప్రభుత్వాసుపత్రులపై మరింత నమ్మకం కలిగేలా సేవలు అందించాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఫీవర్ సర్వే కొనసాగుతుందని



తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలంతా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. అనారోగ్యానికి గురైతే తక్షణమే ప్రభుత్వాసుపత్రికి రావాలని సూచించారు. అనంతరం మండల పరిధిలోని మంబాపూర్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి హాస్టల్ వసతులపై ఆరా తీశారు. అనంతరం చైతన్యనగర్ ను సందర్శించి ప్రజలతో ముచ్చటించారు. వారి



సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు పీహెచ్ సీ ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ బుచ్చిబాబు, మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యార్థి ప్రపంచ స్థాయిలో
# గేమ్ చేంజర్ గా మారాలి

### డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క
### రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ స్కూల్ కుఇంచార్జ్ మంత్రి, స్పీకర్, చీఫ్ విప్‌లతో కలిసి శంకుస్థాపనలు



**యాలాల జూలై 29 (రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్లో నేటి విద్యార్థులు చదువుకున్న వారు ప్రపంచంలో గేం చేంజర్ గా మారాలనే ఉద్దేశంతో అన్ని వసతులతో కూడిన స్కూళ్లను నిర్మాణం చేస్తూ చదివే విద్యార్థి భవిష్యత్తులో తెలంగాణ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలనె సంకల్పం అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం లో మంగళవారం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, తెలంగాణ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలతో రు 2020 కోట్ల వ్యయం తో పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని దౌలాపూర్ గ్రామంలో రు.200 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూళ్ కు శంకుస్థాపన చేశారు. అలగే తాండూర్ నియోజకవర్గంలో 20 కోట్ల వ్యయంతో పలు గ్రామాలలో సబ్ స్టేషన్ ల ఏర్పాటులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడుతూ..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలో అన్ని కులాల ఏకం చేస్తూ విద్యార్థులు అందరూ ఒకే చోట చదవాలని, అది కూడా ఇంగ్లీష్ మీడియం గా ఏర్పాటుచేస్తూ ఇంటిగ్రేటెడ్ స్కూలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇలా రాష్ట్రంలో 104 ఇంటిగ్రేటెడ్ స్కూలను నిర్మిస్తున్నట్లుగా తెలిపారు. తద్వారా తెలంగాణ విద్యార్థి ప్రపంచ స్థాయిలో గెమ్ చేంజర్ గా మారాలని , తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను ప్రపంచస్థాయిలో భవిష్యత్తులో ఆ విద్యార్థి తీర్చాలని సంకల్పంతో స్కూలను నిర్మిస్తున్నట్లుగా తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తూ ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా సబ్ స్టేషన్ లను కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్నట్లుగా తెలిపారు. మరొకవైపు రాష్ట్రంలో 42% రిజర్వేషన్ ప్రక్రియ పూర్తయిందని దానిని రాష్ట్ర మంత్రులు అందరూ ఏకీభవంగా ఉన్నారని తెలిపారు. దీని ఆమోదం పై కేంద్రానికి కూడా పంపించడం జరిగిందని త్వరలోనే రిజర్వేషన్ ఒత్తిడి పై



ఢిల్లీలో ధర్నా చేసి కేంద్రం పై ఒత్తిడి తీసుకొని వస్తామని అన్నారు. 42% శాతం రిజర్వేషన్ కు రాష్ట్ర పతి కి కూడా విజ్ఞప్తి చేస్తామని తెలియజేశారు.అంతకుముందు జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శనం చేసుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా ఎస్. పి. నారాయణరెడ్డి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు నర్సి రెడ్డి, యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి, హాజీపూర్ మాజీ సర్పంచ్ వొంగోనిబాయి శ్రీనివాస్, అక్బర్ బాబా, బీ బ్లాక్ అధ్యక్షులు అనీల్ కుమార్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు భీమయ్య, సీనియర్ నాయకులు హన్మంతు, కాలాల్ చంద్ర శేఖర్, యాలాల తహసీల్దార్ వెంకట స్వామి, ఎంపీడీఓ పుష్పలీల, ఆర్. ఐ. లు వేణు, శివ చరణ్, వివిధ శాఖల అదుకారులు, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు రూపంలో భర్తకు బర్త్ డే..

## 9 సంవత్సరాలుగా బర్త్ డే వేడుకలు జ్ఞాపకార్ధంగా ప్రతి ఒక్కరు చెట్టు నాటాలి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ విజయలక్ష్మి





**తాండూరు జూలై (రిపబ్లిక్ న్యూస్)** భర్త నాటిన చెట్టును భర్త రూపంగా భావించి భర్త బర్త్ డే రోజున ఆ చెట్టు దగ్గరికి వెళ్లి అందరిని పిలిచి బర్త్ డే వేడుకలు జరుపు కుంటున్నారు వికారాబాద్ జిల్లా తాండూరు కు చెందిన మున్సిపల్ మాజీ చైర్పర్సన్ విజయలక్ష్మి అవును మీరు వింటున్నది నిజమే. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కోట్రికావిజయలక్ష్మి తన భర్త కోట్రికా వెంకటయ్య పుట్టిన రోజు నా భార్య భర్తలు ఇద్దరు తన ఇంటి ముందు ఓ చెట్టును నాటారు. భర్త వెంకటయ్య చనిపోయిన తర్వాత. ఆయన జ్ఞాపకార్ధకంగా భర్త పుట్టిన రోజును చెట్టు తో జరుపుకుంటుంది. మంగళవారం జులై 29వ తేదీన తన భర్త పుట్టినరోజు ఉండడం తో తాండూరు వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో ఈ వేడుకలు విజయలక్ష్మి తన కుటుంబ సభ్యులతో , తన భర్త వెంకటయ్య స్నేహితులతో కలిసి పుట్టినరోజు వేడుకలను జరిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ పుట్టినరోజు నాడు ఒక మొక్కడు నాటితే బావుంటుందని ఆకాంక్షించారు. ఆ మొక్కను నాటి సంరక్షిస్తే మన తీపి గుర్తులు వాటితో పంచుకోవచ్చని అలాగే పర్యావరణ పరిరక్షణకు కూడా తోడు అవుతుందని అన్నారు మొక్క ఈరోజు వృక్షమై ఇలా నాకు తన భర్త రూపం కనిపించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి కుటుంబ సభ్యులు మరియు వారి భర్త స్నేహితులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు



## ఘనంగా పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై30రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ గారి జన్మదిన సందర్భంగా నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, మాజీ కౌన్సిలర్ అభిషేక్ షెట్కార్, మాజీ ఎంపిటిసి ముజామిల్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకల గోపాల్,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, నాయకులు పోచయ్య, శ్రీను,శంకర్ నాయక్, సంతోష్ కురుమ,కిషన్ నాయక్,శంకర్,ఉపరి నారాయణ, దస్తగిరి, లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించండి

### బిఆర్ఎస్వి డిమాండ్ - డిప్యూటీ సీఎంకు వినతి పత్రం అందజేత







**తాండూరు ,జులై 29 (రిపబ్లిక్ న్యూస్ )** కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించి, మంత్రులు అభివృద్ధి కార్యక్రమాలలో పర్యటన చేయాలని తాండూరు బిఆర్ఎస్వి ప్రతినిధులు డిమాండ్ చేశారు. మంగళవారం తాండూరు నియోజకవర్గంలోని రు 230 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాని తాండూరు నియోజకవర్గంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి హాజరై పర్యటన చేశారు. ఈ మేరకు తాండూరు బిఆర్ఎస్వి జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ తన అనుచరులతో కలిసి ఉపముఖ్యమంత్రి కి పలు డిమాండ్ల పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్వి నాయకులు దత్తాత్రేయ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వెంటనే విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు అలాగే విద్యా భరోసా కార్డ్, మూడు లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చాలని తెలిపారు. అలాగే నూతన వృద్ధులకు పింఛన్లు, ప్రతి మహిళకు ఇచ్చిన హామీ ప్రకారం రూ 2500 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు వినోద్ కుమార్, చంద్రకాంత్ రెడ్డి ,కామిగ్ విక్రాంత్, తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూలై 29( రిపబ్లిక్ న్యూస్ )** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం అయ్యేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులకు సూచించారు. మంగళవారం బీర్పూర్ మండలం కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం మంజూరైన లబ్ధిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణాలకు కలెక్టర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు పనులను ప్రారంభించేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువు లోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఏదేని కారణాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్ధిదారులను కలిసి, వారికి ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి అవగాహన కల్పించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ స్వయంగా కలిసి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తిచేయాలని, నిర్మాణ దశలను బట్టి లబ్ధిదారుల ఖాతాలో వెంట వెంటనే డబ్బులను జమ చేయిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ భాస్కర్, డి.పి.ఓ మదన్ మోహన్, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అడుగుల్లో కాన్సిరామ్, పి. వి. రావు గార్ల స్ఫూర్తి తో రాజ్యాంగ పరిరక్షణ యాత్రని విజయవంతం చేస్తాం!

### - ఆర్. పి. ఐ.పార్టీ చిత్తూర్ జిల్లా అధ్యక్షులు పార్థ సారథి.




**చిత్తూర్ టౌన్ 28జులై (రిపబ్లిక్ న్యూస్ ):** మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆగష్టు 3 వ తేది ఉదయం 9 గంటలకు చిత్తూరు జిల్లా కుప్పం నుండి మొదలయ్యే " రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో " చిత్తూర్ జిల్లా లోని తమ పార్టీ శ్రేణులు ప్రతి అడుగు కలిసి పయనిస్తామని రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా చిత్తూర్ జిల్లా అధ్యక్షులు పార్థ సారథి, రిపబ్లిక్ మీడియా తో తెలిపారు."రాజ్యాంగం లో కల్పించిన ప్రాధమిక హక్కుల మీద ప్రజలకు అవగాహన కల్పించడం, ఆదేశిక సూత్రాలు ప్రభుత్వలకు ఏమి ఆదేశిస్తున్నాయో సామాన్యులకు అర్ధం అయ్యేలా చెప్పడం,పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం మరియు ప్రజలు ఎలా అడుగులు వెయ్యాలో పేదలకు వివరించడం,ప్రశ్నించడం సామాన్యుల కు అర్ధం అయ్యేలా వివరిస్తూ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్న పరిమిత్తుల్ని తదిహర విషయాలును బహిర్గతం చేస్తూ,ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ లు కల్పించాలని యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని, జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ లు పెంచాలని, ప్రజలకు రాజ్యాంగం సూత్రాలని అందించాలని, ఇత్యాది విషయాలతో మొదలు అవుతున్న ఈ యాత్ర కుప్పం లో మొదలై ఇచ్చాపురం వరకు సాగుతుంది,కనుక ఈ యాత్రను విజవంతం చెయ్యాలని, చిత్తూర్ జిల్లాలోని రాజ్యాంగాన్ని కాపాడాలని ఉవ్విళ్లూరుతున్న ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నాం అనీ మీడియా తో పార్థసారథి అన్నారు.

# మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య





మృతుడు కూన రఘు( ఫైల్ ఫోటో)

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జులై 29 ( రిపబ్లిక్ న్యూస్):** డిగ్రీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేనని బెంగతో మనస్థాపానికి గురై జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వెల్గటూర్ ఎస్సై ఆర్. ఉమాసాగర్ కథనం మేరకు మండలంలోని పైడిపల్లి గ్రామానికి చెందిన కూన రఘు(22) డిగ్రీ వరకు విద్యనభ్యసించాడు. పరీక్షల్లో మూడు సబ్జెక్టులలో ఫెయిల్ అయ్యాడు. దీంతో కరీంనగర్ లోని ఓ పెట్రోల్ బంక్ లో పని చేస్తూ డిగ్రీ పరీక్షలు రాస్తూ ఉండేవాడు, తాను ఎంత చదివిన డిగ్రీలో ఉత్తీర్ణత సాధించలేకపోతున్నానని కుటుంబ సభ్యులతో బాధను వ్యక్తపరిచేవాడు. ఇక నేను డిగ్రీలో ఉత్తీర్ణత సాధించలేనని మనస్థాపంతో 29 న మంగళవారం సుమారుగా మధ్యాహ్నం 01.20 ని. లకు ఇంట్లో ఎవరి లేని సమయం లో పాలిస్టర్ చీర తో ఫ్యాన్ కి ఉరివేసుకోగా, గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. మృతుని తండ్రి కూన మల్లేష్ పిర్యాదు మేరకు కేస్ నమోదు చేసుకొని పంచనామా నిర్వహించి, దర్యాప్తు చేశామని ఎస్సై ఆర్. ఉమాసాగర్ వెల్లడించారు.

# బకెట్ లో పడి రెండేళ్ళ చిన్నారి మృతి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 29 (రిపబ్లిక్ న్యూస్)** పెద్దపల్లి జిల్లా జులపల్లి మండలం లోని పెద్దాపూర్ గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది గ్రామానికి చెందిన గుండు సతీష్ కుమార్తె గుండు శాన్వి (2) ఇంటి వెనకాల ఆడుకుంటుండగా ప్రమాదవ శాత్తు బకెట్ లో పడింది దింతో తల కిందికి కాళ్ళు పైకి ఉండటాన్ని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చిన్నారిని బయటకు తీసి చికిత్స కోసం నగునూర్ ఆసుపత్రికి తరలించగా అప్పటికి కే మృతి చెందింది తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సనత్ తెలిపారు

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ తెలంగాణ ఈసి మెంబర్ గా గెలుపొందిన సందర్బంగా సన్మానం.






**మెట్టుపల్లి :జగిత్యాల జిల్లా: (రిపబ్లిక్ న్యూస్)**సేవాభావంతోనే ఉన్నత పదవులు లభిస్తాయి అని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి కె. నాగేశ్వర్ రావు అన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ జడ్జెస్ అసోసియేషన్ ఎన్నికల్లో మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ ఈసి మెంబర్ గా గెలుపొందిన సందర్భంగా ఆయనకి మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరు అయినా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి జ్యుడిషియల్ అధికారుల సంఘానికి జగిత్యాల జిల్లా నుండి అరుణ్ కుమార్ ప్రాధాన్యత వహించడం మన అందరికీ గర్వకారణంగా ఉందన్నారు. మెట్ పల్లి న్యాయధికారీగా ఉన్న అరుణ్ కుమార్ భవిష్యత్తులో కూడా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు. బార్ అసోసియేషన్ సన్మానం తనపై మరింత బాధ్యత పెంచిందని సన్మాన గ్రహీత మరియు జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లోఅడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్, కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, మెట్ పల్లి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రామ్ దాస్, ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, ఈసి మెంబర్లు కట్ట నర్సాగౌడ్, మన్నె గంగాధర్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# కాంగ్టి సీఐగా బాధ్యతలు చేపట్టిన వెంకట్ రెడ్డి



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై30రిపబ్లిక్ న్యూస్** కాంగ్టిమండల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వెంకట్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు సిర్గాపూర్లో ఎస్ఐగా పని చేసిన ఆయన పదోన్నతితో కంగ్టికి వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించనని, సర్కిల్ పరిధిలో పేకాట, గంజాయి, లైసెన్స్ లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటానన్నారు.

## నారాయణఖేడ్ నూతన అభివృద్ధికి కృషి చేయాలి: జిల్లా కలెక్టర్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై30రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ డివిజన్ గా బాధ్యతలు స్వీకరించిన ఉమా హారతి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ప్రావీణ్యను మంగళవారం కలిశారు. కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించారు, సబ్ కలెక్టర్ నారాయణఖేడ్ డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని నూతన సబ్ కలెక్టర్ కు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు.

## NH 161 హైవేపై రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించిన కల్హేర్ మండల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై30రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంకల్హేర్ మండలం మాసా న్ పల్లి శివారు161 హైవే రోడ్డుపై %ూ×% మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో %×మీా% బృందం రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. వాహనదారులు ప్రయాణించేటప్పుడు బైక్ పై హెల్మెట్, కారులో సీటు బెల్టు ధరించాలన్నారు. మద్యం సేవించి పాదచారులు హైవే పైకి రాకూడదన్నారు. మైనర్లకు వాహనాలు నడిపేందుకు అనుమతి ఇవ్వరాదని %ూ×% సూచించారు. ఇందులో %×మీా% మేనేజర్ కాజా మైనుద్దీన్, %జ=×% జీవన్, %ఝూ% రాజు గౌడ్ ఉన్నారు.

## హత్నూర లోని కేజీబీవీ విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై30రిపబ్లిక్ న్యూస్** హత్నూరలోని కేజీబీవీ బాలికలతో కలిసి కలెక్టర్ ప్రావీణ్య సోమవారం రాత్రి భోజనం చేశారు. అనంతరం కస్తూర్బా పాఠశాలను పరిశీలించి వస్తువుల నాణ్యతను చూశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ప్రత్యేక అధికారికి సూచించారు. రాత్రి విద్యార్థులతో కలెక్టర్ నిద్రించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.



# శ్రీశైలంలో జీపు, ఆటో డ్రైవర్లకు రోడ్ సేఫ్టీ పై అవగాహన





**నంద్యాల క్రైం, జులై 29, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు మంగళవారం శ్రీశైలం సిఐ ప్రసాదరావు తమ సిబ్బంది రఘునాథుడు, బాలకృష్ణ, అమర్నాథరెడ్డి, వెంకట్ నారాయణ, నాను నాయక్ సహేతంగా శ్రీశైలం లో గల జీప్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, యజమానులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీశైలం దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు. శ్రీశైలం ప్రసాదరావు మాట్లాడుతూ వాహన రికార్డులు ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్, బీమా, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, కాలుష్య ధృవీకరణ పత్రాలు ఉండాలి. యాత్రికుల పట్ల మంచి ప్రవర్తన తో నడుచుకోవాలి. మద్యం సేవించి వాహనాలు నడపకూడదు. అతి వేగంగా వాహనాన్ని నడపరాదు. వాహన పరిమితికి మించి ప్రయాణికులను చేరవేయరాదు. సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదు. మోటార్ సైకిల్ నడిపే వాళ్ళు హెల్మెట్ ధరించడం. కారు నడిపే వాళ్ళు సీట్ బెల్ట్ ధరించడం. యాత్రికుల నుండి అదనపు ఛార్జీలు డిమాండ్ చేయవద్దు. వాహన బీమా యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. అన్ని రికార్డులు సక్రమంగా ఉన్న వాహనదారులకు పోలీస్ నెంబర్లు ఇవ్వడం జరుగుతుంది. ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ జ్యోతిర్లింగం, శక్తిపీఠమైన శ్రీశైల మహా పుణ్యక్షేత్రానికి భారతదేశ%శీ% అన్ని ప్రాంతాల నుండి భక్తులు రావడం జరుగుతుంది కాబట్టి వారితో మర్యాదగా నడుచుకోవాలి. అదేవిధంగా దేవస్థానం యొక్క ప్రతిష్టకు, ప్రాముఖ్యతకు భంగం కలిగించరాదు. అవాస్తవాలు అసత్యాలను ఎవరైనా సోషల్ మీడియాలో దురుద్దేశంతో ప్రచారం చేయకూడదు. ఎవరైనా దేవస్థానం పరంగా క్రిమినల్ కేసుల్లో ఇన్వాల్వ్ అయితే వారి పైన కఠినమైన చర్యలు తీసుకోబడతాయి అని చెప్పడం జరిగింది.

# మెరుగైన భవిష్యత్తుకు సహకార సంఘాలు పునాది లాంటివి

## సహకార సంఘాల ద్వారా అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలి

## జెసి సి.విష్ణు చరణ్



**నంద్యాల, జూలై 29( రిపబ్లిక్ న్యూస్):**
మెరుగైన భవిష్యత్తు నిర్మించడానికి సహకార సంఘాలు పునాది లాంటివని జిల్లాలో సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని విసి హాల్ నందు జిల్లా కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ....నంద్యాల జిల్లాలో 56 కో-ఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయన్నారు. సొసైటీలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రతి గ్రామానికి సొసైటీ సేవలు అందించాలన్నారు. ఇందులో ముఖ్యంగా నాబార్డు, డిసిసిబి లు ఫైనాన్షియల్ గా సపోర్ట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. మల్టీపర్పస్ ఫెసిలిటీస్ సెంటర్ గోడౌన్స్ రైతుల అవసరం మేరకు ఇవ్వాలన్నారు. జిల్లాలో పండిస్తున్న పంటలకు అనవసరంగా యూరియా వాడకూడదని యూరియా ఎక్కువగా వాడటం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ఒక ఎకరాకు రెండు బ్యాగులు మాత్రమే యూరియా వాడాలని అధిక మోతాదులో యూరియా వాడినట్లయితే పంట దిగుబడి తగ్గిపోయి ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రామాంజనేయులు, నాబార్డు డిడిఎం కార్తికేయ, డిసిసిబి శివలీల, జెడి ఫిషరీస్, జెడి పశుసంవర్ధక శాఖ, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పనకు ప్రణాళికలు



**మహానంది, జూలై 29,(రిపబ్లిక్ న్యూస్):**
మహానందిలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని దేవదాయశాఖ ఇన్‌ఛార్జ్ డీఈ శ్రీనివాసులు తెలిపారు. మహానంది ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డితో కలిసి నూతనంగా నిర్మించనున్న వసతి గృహాల నిర్మాణ స్థలాన్ని, దేవస్థానం పాత కార్యాలయాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 10.35 కోట్లతో 55 వసతి గృహాల నిర్మాణ పనులను త్వరలోనే మొదలు పెడతామన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. దేవస్థానం పాత కార్యాలయానికి తగిన మరమ్మతులు చేస్తే ఉపయోగం లోకి తీసుకురావచ్చు అని చెప్పారు. వసతి గదుల నిర్మాణం, దేవస్థానం కార్యాలయ వినియోగంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఏఈఓ మధు, ఆలయ సూపరింటెండెంట్లు అంబటి శశిధర్ రెడ్డి, నీలకంఠ రాజు, ఇన్ఛార్జ్ సూపరింటెండెంట్ పి. సుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# మహానందిలో ఏపీ జైళ్ల శాఖ డీజీ పూజలు

## - మహానందీశ్వర సన్నిధిలో విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ





**మహానంది, జూలై 29,( రిపబ్లిక్ న్యూస్):**
మహానందిలో ఏపీ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ అంజనీ కుమార్ మంగళవారం పూజలు చేశారు. శ్రీమహానందీశ్వర స్వామి దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ సుబ్బారెడ్డి స్వాగతం పలికారు. ఆయన శ్రీకామేశ్వరి దేవి, శ్రీ మహానందీశ్వర స్వామివారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేశారు. దర్శనం అనంతరం వారికి స్థానిక అలంకార మండపంలో స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు.

**మహానందీశ్వర సన్నిధిలో**
మహానందీశ్వర స్వామి సన్నిధిలో విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ చౌడేశ్వరి కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం పూజలు నిర్వహించారు. మహానందీశ్వర స్వామి దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు శ్రీ కామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. దర్శనం అనంతరం ఆలయ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య, వేద పండితులు స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు చేయించారు.

# ఎన్నికల హామీలను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం..

## ప్రజలు బుద్ధి చెప్పండి... మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి



**నంద్యాల జూలై 29( రిపబ్లిక్ న్యూస్) :**
ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు కూటమి నేతలు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పి వాటిని గాలికి వదిలేసారని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండల కేంద్రంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి నాయకులు అశోక్ రెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్సిపి విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి నేతలు రాష్ట్ర ప్రజలను సూపర్ సిక్స్ పథకాల పేరుతో మోసం చేసి అధికారాన్ని దక్కించుకున్నారని, ఇచ్చిన హామీలను, వాగ్దానాలను గాలికి వదిలేసారని విమర్శించారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రూపొందించిన మేనిఫెస్టోలోని పథకాలను 99% అమలు చేశారని, ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చారని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం గోస్పాడులో అమ్మఒడి పథకంలో అర్హులైన 449 విద్యార్థుల తల్లులకు వారి ఖాతాలో నేరుగా నగదును జమ చేశారని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకంలో భాగంగా కేవలం 376 మంది విద్యార్థుల తల్లులకు మాత్రమే నగదును అందించారని, ఈ వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి రోజు నుండి నేటి వరకు వైఎస్ఆర్సిపి ఎంపీలను, ఎమ్మెల్యేలను, నాయకులను, కార్యకర్తలను, సోషల్ మీడియా ప్రతినిధులను అలాగే ప్రభుత్వంలో పని చేసిన ఉన్నత అధికారులను టార్గెట్ చేస్తూ వారిని వేధింపులకు గురిచేసి అక్రమ కేసులను బనయించారని అన్నారు. ఇక రైతులకు అన్నదాత సుఖీభవ అమలు ఊసే లేదని తెలిపారు. పొదుపు సంఘాలకు వడ్డీలు లేని రుణాలను అందించిన పరిస్థితి కనిపించలేదని విమర్శించారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూలు తెగలు, మైనార్టీలకు 50 సంవత్సరాల వయస్సు పైబడిన అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని కూటమి ప్రభుత్వ నేతలను సూటిగా ప్రశ్నించారు. తామ అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచమని ప్రజలకు హామీలు ఇచ్చారని అయితే నేడు అందుకు విరుద్ధంగా ప్రజలకు విద్యుత్ షాక్ కొట్టే విధంగా చార్జీలను రెట్టింపు చేశారని అన్నారు. వర్షాలు బాగా కురిసి రైతులు పంటలను సాగు చేసుకునేందుకు సిద్ధమైనప్పుడు సాగుకు యూరియా కొరత ఏర్పడిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సర్పంచ్ నుండి జడ్పిటిసి వరకు అందిస్తున్న గౌరవ వేతనాలను పెంచుతామని చెప్పారని, అయితే ఇచ్చే గౌరవ వేతనాలను సరిగా ఇవ్వడం లేదని తెలిపారు. జూనియర్ న్యాయవాదులకు ప్రతినెల పదివేల రూపాయల స్టైఫండ్ ఇస్తామని చెప్పి న్యాయవాదులనే మోసం చేశారని ఎద్దేవా చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నాటికి బదిలీ అయిన 60 వేల మంది ఉపాధ్యాయులకు రెండు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం జీతాలు బకాయి పడ్డారని పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరిస్తామని ఇచ్చిన హామీ ఎటుపోయిందో చెప్పాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 2014 వరకు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా ఉన్న వారిని రెగ్యులర్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించామని తెలిపారు. గోస్పాడు గ్రామానికి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో నాడు నేడు క్రింద ఒక కోటి రూపాయలను ఖర్చు చేయడం జరిగిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటిని అమలు చేయకుండా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని, ఇటువంటి కూటమి ప్రభుత్వానికి ప్రజలు భవిష్యత్తులో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను ప్రతి ఇంటికి తిరిగి వాస్తవ పరిస్థితులను తెలియజెప్పాలని, బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క వైఎస్ఆర్సిపి నాయకుడు, కార్యకర్త విజయవంతం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో. మాజీ జడ్పిటిసి ప్రహ్లాద రెడ్డి, గోస్పాడు ఎంపీపీ ఆర్థర్ సైమాన్, వైఎస్ఆర్సిపి గోస్పాడు మండల అధ్యక్షుడు పిపి రాజశేఖర్ రెడ్డి, గోస్పాడు మాజీ సొసైటీ అధ్యక్షుడు బెక్కాం రామ సుబ్బారెడ్డి, పిపి మధు సుదన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వైస్ ఎంపీపీ రాజు మరియు ఎంపీటీసీలు సర్పంచులు మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# వైసీపీ జగన్ పాలనలో బియ్యం కుంభకోణం

# దేశంలోనే అతిపెద్ద స్కామ్

**సర్వరాయసాగర్ నీళ్లు రైతు లకు కాకుండా భారతీ సిమెంట్ ఫ్యాక్టరీకి, జగన్ మేనమామ బత్తాయి తోటలకే పరిమితం చేశారు.**

**వైసీపీ గత ఇదేళ్లలో రైతులను పట్టించుకోకుండా మోసం చేసింది.**

**- సీఎం చంద్రబాబు పాలనలోనే రైతులకు భరోసా - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



**నంద్యాల జూలై 29( రిపబ్లిక్ న్యూస్) :**
వై ఎస్ జగన్ వైసీపీ ఇదేళ్ళ పాలనలో మద్యం స్కామ్ కంటే అతిపెద్ద స్కామ్ బియ్యం అక్రమ రవాణా అని, విదేశాలకు మన రైతులు పండించిన బియ్యాన్ని వైసీపీ నాయకులు అక్రమంగా తరలించి సుమారు లక్ష కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని, ఈ బియ్యం స్కామ్ పై సి బి ఐ విచారణ చేయాలని తాను డిమాండ్ చేస్తున్నట్టు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.
మంగళవారం ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో టీడీపీ ఎంపీలతో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత వైసీపీ జగన్ పాలనపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నిప్పులు చెరిగారు. మంగళవారం పార్లమెంట్ లో జార?ండ్ ఎంపీ ఒకరు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ను ప్రధాన మంత్రి ఫజల్ భీమా నిధులు రైతులకు ఎప్పుడు విడుదల చేస్తారని ప్రశ్నించగా పార్లమెంట్ సాక్షిగా గత వైసీపీ జగన్ పాలనలో రైతులకు చేసిన పాపాలను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి ఉదాహరణగా చెప్పడం జరిగిందని, ప్రధాన మంత్రి ఫజల్ భీమా యోజన రైతుల వాటా కేంద్రానికి రూ. 2500 కోట్లు పెండింగ్ పెట్టారని, అలాంటి ప్రభుతత్వాలు ఉన్నంత కాలం కేంద్రం ఏమీ చేయలేదని, ఇలాంటి వారి వారివల్ల వ్యవస్థనే మార్చుకోవాల్చి వస్తుందని కేంద్ర మంత్రి పార్లమెంట్ వేదిక ద్వారా ఘాటుగా చెప్పడం, తాము రైతులకు మేలుచేశాం ఇలా అనవద్దని వైసీపీ ఎంపీలు ఎందుకు అనలేదని, అసలు వారు పార్లమెంట్ కు వస్తేకదా అని వైసీపీ ఎంపీల గురించి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. రైతు బిడ్డగా రైతు కష్టం, నష్టం తెలిసిన నేతగా సీఎం చంద్రబాబు నాయకుడు నాయకత్వంలో రైతుల మేలుకోసం పనిచేస్తుంటే తన ఇదేళ్ళ పాలనలో నిద్రపోయి ఇప్పుడు రైతు యాత్ర పేరుతో కపట ప్రేమ రైతులపై జగన్ అలాగేపోయడం విడ్డురంగా ఉందని ఎంపీ శబరి అన్నారు. మామిడి, పొగాకు, పండ్ల తోటల రైతుల కోసం యాత్రలు చేసే జగన్ ఆయన పాలనలో ఆ రైతుల గురించి ఎందుకు పట్టించుకోలేదని ఆమె నిలదీశారు. రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం రైతు మేలుకోసం పనిచేస్తుందని, అది ఓర్వలేని జగన్ అవాస్థవ, డైవర్స్ రాజకీయం చేస్తున్నారని, రాష్ట్రంలో 6.5 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి పంటలో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి పంట ఎం ఐ ఎస్ ద్వారా చంద్రబాబు ప్రభుత్వం కొనుగోలు చేయించిందని, మిగిలిన రైతుల వద్ద ఉన్న మామిడి పంట కేంద్ర ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయాలని టీడీపీ ఎంపీలు గా ఈ రోజు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిని కోరుతున్నామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. పొగాకు రైతుల గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదని, వైసీపీ ఇదేళ్ళ పాలనలో పొగాకుకు ఈ ప్రొక్యూర్ మెంట్ చేయకుండా రైతులను మానసిక వేదనకు గురించేసి వైసీపీ నేతలు కోల్ కత్తాలోని డోళ్ళ పొగాకు కంపెనీలకు మధ్య దళారీలా గుండా కిలో పొగాకు 3, 4 రూపాయలకే తక్కువ ధరకు కొల్లగొట్టి మోసం చేశారని రైతులే ఆరోపణలు చేసింది మరువ వద్దన్నారు. సీఎం చంద్రబాబు రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తం కొనుగోలుకు ఆదేశించారని ఎంపీ శబరి చెప్పారు. వైసీపీ పాలనలో గ్రామాల్లోని రైతు భరోసాకేంద్రాల ద్వారా నకిలీ ఎరువులు, నాసిరకం విత్తనాలు రైతులకు అంటగట్టి దోసుకున్నారని, కొన్ని రైతు భరోసా కేంద్రాలకు అద్దె చెల్లించకుండా వైసీపీ వెళ్ళిపోతే సీఎం చంద్రబాబు ఆ పాత బకాయిలు చెల్లించి రైతులకు అండగా ఉన్నారన్నారు. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో అరటి, బత్తాయి పంటలకు సాగునీరు అందించకుండా వేలాది మంది రైతు లకు ఉపయోగపడే సర్వారాయ సాగర్ ప్రాజెక్టు 3.7 టి ఎం సి ల నీళ్లు కేవలం భారతీ సిమెంట్ ఫ్యాక్టరీకి, జగన్ మేనమామకు చెందిన 800 ఎకరాల చీని ( బత్తాయి ) తోటలకు వాడుకొని రైతులకు సాగునీరు లేకుండా చేసిన ఘనుడు జగన్ అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విమర్శలు చేశారు. రాయలసీమ రైతుల కరువుకు పరిష్కారం చూపేందుకు టీడీపీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆనాడు జోలేపట్టీ, బిక్ష మెత్తి రూ 1.50 లక్షలు కరువు రైతు లకు ఇచ్చి ఆధుకున్నారని, ఎస్ ఆర్ బి సి, తెలుగు గంగ, ఇలా అనేక ప్రాజెక్టులు ఇచ్చారని, సీఎం చంద్రబాబు జి ఎన్ ఎస్ ఎస్, హెచ్ ఎన్ ఎస్ ఎస్, ఎస్ ఆర్ బి సి, తెలుగుగంగ తదితర ప్రాజెక్టులకు నీరు అందిస్తూ సాగునీరు, తాగునీటి కష్టాలు రాయలసీమలో తొలగిస్తున్నారని, పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు విడుదల చేసి పనులు ముందుకు తీసుకొని వెళుతున్న సీఎం చంద్రబాబు పై రైతు వ్యతిరేక ముద్ర వేయాలనుకోవడం జగన్ మూర?త్వానికి నిదర్శనం అని ఎంపీ శబరి అన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలి

## సమన్వయంతో విధానపరమైన లోపాలను అధిగమించాలి - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, జూలై 29( రిపబ్లిక్ న్యూస్) :**
జిల్లాలో కేంద్ర ప్రభుత్వ నిధుల సహకారంతో అమలవుతున్న పథకాలను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు.
మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను పరిశీలించడానికి జిల్లాకు విచ్చేసిన జాతీయ స్థాయి పర్యవేక్షణ కేంద్ర బృంద (నేషనల్ మానిటరింగ్ టీం) మరియు జిల్లా అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో ఆయా శాఖల ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను పరిశీలించడానికి బృంద లీడర్ సంతోష్ ఫరీదా నేతృత్వంలో... ఈనెల 19 నుంచి 29 మంగళవారం వరకు జాతీయ స్థాయి పర్యవేక్షణ కేంద్ర బృందం (ఎన్ ఎల్ ఎం) జిల్లాలో పర్యటించిందన్నారు. సదరు బృందం జిల్లా నందలి మూడు మండలాలలోని ఉయ్యాలవాడ, జూపాడుబంగ్లా, నంద్యాల మండలంలోని పాంపల్లి, గోవిందపల్లి, జంబులదిన్నె, పారుమంచాల, జూపాడుబంగ్లా, లింగందిన్నె, భీమావరం మరియు బిల్లలాపురం గ్రామపంచాయతీలు సందర్శించి వివిధ కేంద్ర పథకాల కింద అమలవుతున్న పనులను పరిశీలించడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీలలో ఆయా పథకాల ద్వారా అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పనులను పరిశీలించి, వాటిలో గుర్తించిన విధానపరమైన అంశాలను కలెక్టర్ సమక్షంలో హాజరైన సంబంధిత శాఖల అధికారులతో బృందం సభ్యులు కూలంకషంగా చర్చించారు. పలు అంశాలలో తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టాల్సిన పనులపై పలు సలహాలు, సూచనలు జారీ చేశారు.
జాతీయస్థాయి పర్యవేక్షణ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించి, సూచించిన మేరకు పథకాలను అమలు పరచడంలో ఎలాంటి విధానపరమైన లోపాలు లేకుండా సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు నియమ నిబంధనలకు అనుగుణంగా పథకాలను లబ్ధిదారులకు చేర్చేందుకు పారదర్శకంగా విధానాలను అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎన్ఎల్ఎం లీడర్ సంతోష్ ఫరీదా, సభ్యులు సూర్య ప్రదాన్, డ్వామా పిడి సూర్యనారాయణ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com